ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
తిరుపతి
జిల్లా వార్తలు | 7
ఆదివారం 30 మార్చి 2025

నవ వసంతం

జిల్లా అభివృద్ధిపై చిగురిస్తున్న ఆశలు



ఐదేళ్ల అరాచకం అంతమైంది. విధ్వంసంలోంచి నిర్మాణం దిశగా పాలన మళ్లింది. కొత్త ప్రభుత్వం పగ్గాలు చేపట్టిన తర్వాత వస్తున్న తొలి ఉగాదికి తిరుపతి జిల్లా ప్రజలు కోటి ఆశలతో స్వాగతం పలుకుతున్నారు. ఈ పది నెలల కాలంగా జిల్లాలో జరుగుతున్న పనులను చూసి భవిష్యత్తుపై నమ్మకాలు పెంచుకుంటున్నారు. విశ్వావసు నామ సంవత్సరంపై జిల్లా ప్రజల్లో చిగురు తొడుగుతున్న ఆశలు ఇవీ...

- తిరుపతి, ఆంధ్రజ్యోతి



పులికాట్ పూడికతీతకు అడుగులు

పులికాట్ సరస్సులో పూడిక తీత పనులకు కదిలిక రానుంది. దశాబ్దాలుగా సముద్ర ముఖద్వారాల వద్ద పూడికతో పులికాట్‌లోకి నీరు రావడం తగ్గింది. మత్స్య ఉత్పత్తి గణనీయంగా పడిపోయింది. మత్స్యకార కుటుంబాలు నష్టపోతున్నాయి. పూడిక తొలగింపునకు గతేడాది కేంద్ర ప్రభుత్వం రూ.97 కోట్లు మంజూరు చేసింది. ఏపీ మ్యారిటైమ్ బోర్డు ద్వారా ఈ ఏడాది పనులు ప్రారంభించనున్నారు.

ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో కదలిక!

సోమశిల-స్వర్ణముఖి లింక్ కెనాల్, గాలేరు-నగరి, అల్తూరుపాడు, బాలాజీ రిజర్వాయర్ వంటి ముఖ్యమైన ఇరిగేషన్ ప్రాజెక్టుల పనులపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ ప్రాజెక్టుల నిధులకు సంబంధించి ఇటీవల కలెక్టర్ వెంకటేశ్వర్ చేసిన ప్రతిపాదనపై సీఎం సానుకూలంగా స్పందించారు. ఈ ఏడాదిలో ప్రాజెక్టులన్నీ చేపడతామని ప్రకటించారు.

సంతోషతీరానికి మత్స్యకారులు..

వాకాడు మండలం పూడిరాయి దొరువు వద్ద సముద్రం, పులికాట్ కలిసే చోట మోడర్న్ ఇంటిగ్రేటెడ్ ఫిష్ ల్యాండింగ్ సెంటర్ (చేపల రేవు) నిర్మాణానికి ప్రభుత్వం రూ.23 కోట్లు కేటాయించింది. మత్స్యకారులకు కొండంత అండగా నిలిచే ఈ సెంటర్ పనులు ఏపీ మ్యారిటైమ్ బోర్డు ద్వారా ఈ ఏడాది చేపట్టేందుకు సీఎం శ్రద్ధ తీసుకుంటున్నారు.



తొండవాడ హౌసింగ్ కాలనీలో సీసీ రోడ్డు

గతుకులు పూడిన రోడ్లు

పల్లె పండుగలో భాగంగా జిల్లా రహదారి కష్టాలు తీరుతున్నాయి. సీసీ, తారు రోడ్ల నిర్మాణాలకు రూ.100.15కోట్లు కేటాయించింది. చాలాచోట్ల రోడ్ల పనులు పూర్తయ్యాయి. అలాగే డ్రెయిన్ల మరమ్మతులకు రూ.27.26కోట్లు మంజూరు చేసింది. 1,358 గోకులం షెడ్ల నిర్మాణానికి రూ.29.354 కోట్లు మంజూరు చేసింది. ఇప్పటికే గతుకుల ఇక్కట్లు తప్పాయి.

శ్రీసిటీ.. ఇక మరింత విస్తరణ

శ్రీసిటీ ప్రత్యేక ఆర్థిక మండలిలో కొత్త పరిశ్రమల సంఖ్య మరింత పెరగనుంది. ఈ క్రమంలోనే ప్రభుత్వం అదనంగా 2,500 ఎకరాలు కేటాయించాలని ఆదేశించింది. ఇందుకోసం ఇప్పటికే 1753 ఎకరాల ప్రైవేటు భూమి, 830 ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించింది. భూసేకరణ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైంది. ఈ ఏడాదిలోనే భూములను శ్రీసిటీకి అప్పగించనుంది.



నాణ్యతగా శ్రీవారి ప్రసాదాలు

తిరుమల శ్రీవారి ప్రసాద నాణ్యతపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. నాణ్యమైన నెయ్యి, ఇతర దినుసులు వాడుతుండటంతో ప్రసాదాలపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సామాన్య భక్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని వీఐపీ దర్శనాలపై పరిమితి విధించింది. అలిపిరి వద్ద మూడు ప్రైవేటు హోటళ్ల నిర్మాణానికి గత ప్రభుత్వం ఇచ్చిన అనుమతులు రద్దు చేసి తిరుమల పవిత్రతను చాటుకుంది.

పూర్తయిన తిరుపతి-నాయుడుపేట రోడ్డు నిర్మాణం

పూతలపట్టు-నాయుడుపేట జాతీయ రహదారి విస్తరణ పనులు ఈ ఏడాది ముగియనున్నాయి. చంద్రగిరి నుంచీ తిరుపతి మీదుగా రేణిగుంట వరకూ ఈ ఆరులేన్ల రోడ్డు పెండింగ్‌ఉంది. రేణిగుంట నుంచీ నాయుడుపేట వరకూ రోడ్డు విస్తరణ పూర్తయింది. దీంతో తిరుపతినుంచీ నాయుడుపేటకు ప్రయాణ వ్యవధి మాత్రమే కాదు ప్రమాదాలూ తగ్గిపోవడంతో ప్రజలు సంతోషిస్తున్నారు.



ఉపాధికి బాట క్రిస్‌సిటీ

కృష్ణపట్నం పోర్టు ఆధారంగా ప్రతిపాదిత క్రిస్ సిటీకి ఈ ఏడాది జనవరి 8న ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబులు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. దీంతో పారిశ్రామిక ప్రగతికి పునాదిరాయి పడింది. మూడు దశల్లో చేపట్టే క్రిస్ సిటీ పూర్తయితే రూ.37 వేల కోట్ల పెట్టుబడులొస్తాయి. 4.67 లక్షల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. చిల్లకూరు మండలం తమ్మినపట్నం, తూర్పు కనుపూరు, కోట మండలంలో తొలి దశ పనులు మొదలయ్యాయి.



సాగరమాల.. పారిశ్రామిక వరమాల

కృష్ణపట్నం పోర్టు నుంచీ నాయుడుపేట వరకూ రూ.960 కోట్లతో నిర్మిస్తున్న ఆరు వరుసల సాగరమాల రోడ్డు ప్రాజెక్టు పారిశ్రామిక కారిడార్‌కు బాటలు వేయనుంది. నాయుడుపేటలో ఎన్‌హెచ్-16, ఎన్‌హెచ్-71లను ఈ రోడ్డు కలపనుంది. గూడూరు నుంచీ పోర్టును కలుపుతూ రూ.300 కోట్లతో రైల్వే లైన్, దుగరాజపట్నం పోర్టును కలుపుతూ రూ.761.37 కోట్లతో రైల్వే లైన్ దీనికి అనుసంధానం కానున్నాయి. కొత్తగా ఏర్పాటయ్యే రెండు గ్రీన్‌ఫీల్డ్ ఎలక్ట్రానిక్స్ మానుఫ్యాక్చరింగ్ క్లస్టర్లను కృష్ణపట్నం పోర్టును కనెక్ట్ చేస్తుంది.

రంజాన్ వేళలు
ఇఫ్తార్: 6:27 (ఆదివారం సాయంత్రం)
సహర్: 4:50 (సోమవారం ఉదయం)

రేపు పీజీఆర్ఎస్ రద్దు

తిరుపతి(కలెక్టరేట్), మార్చి 29 (ఆంధ్రజ్యోతి): ప్రతి సోమవారమూ కలెక్టరేట్‌తో పాటు రెవెన్యూ డివిజన్, మండల కేంద్రాల్లో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్)ను ఈ సోమవారం రంజాన్ పండుగ కారణంగా రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ వెంకటేశ్వర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ సెలవు దినం కారణంగా ఈ కార్యక్రమాన్ని రద్దు చేశామని, ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి అర్జీలతో రావద్దని కోరారు.

నేడు, రేపు రిజిస్ట్రేషన్, జీఎస్టీ కార్యాలయాలు పనిచేస్తాయి

తిరుపతి,మార్చి 29(ఆంధ్రజ్యోతి):రిజిస్ట్రేషన్-స్టాంపుల శాఖ, వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయాలు ఈనెల 30,31 తేదీలలో పనిచేస్తాయని సంబంధిత శాఖల అధికారులు శ్రీరామ్ కుమార్, జాన్‌స్టీవెన్‌సన్ శనివారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. వచ్చేనెల 2నుంచి తిరుపతి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ నిమిత్తం స్లాట్ బుకింగ్ తప్పనిసరి చేశామని శ్రీరామ్‌కుమార్ తెలిపారు. కాగా ఆర్థిక సంవత్సరం ముగింపు దృష్ట్యా జీఎస్టీ రిటర్న్స్ దాఖలు చేయాల్సిన వారు రెండు రోజులు వినియోగించుకోగలరని జాన్‌స్టీవెన్‌సన్ పేర్కొన్నారు.

మే 25న ఐఏటీ ప్రవేశ పరీక్ష

తిరుపతి(కల్చరల్), మార్చి 29(ఆంధ్రజ్యోతి): ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐషర్)లో బీఎస్ ఎంఎస్ ప్రవేశాలకు సంబంధించి ప్రవేశ పరీక్ష మే 25న ఆన్‌లైన్ విధానంలో జరగనుందని ఐషర్ డైరెక్టర్ ప్రొఫెసర్ శాంతను భట్టాచార్య తెలిపారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏప్రిల్ 15వ తేదీ వరకు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని వివరించారు.

రూ.161 కోట్లతో తుడా వార్షిక బడ్జెట్

- 2023-24 జమా ఖర్చులు అకౌంటెంట్ జనరల్ చేత ఆడిట్ చేయాలి
- విలీన ప్రాంతాల మాస్టర్ ప్లాన్ తయారీకి టెండర్
- తుడా పాలకమండలి సమావేశంలో నిర్ణయం

తిరుపతి, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ (తుడా) 2025-26 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో రూ.161 కోట్లకు ఆమోదం తెలిపారు. తుడా కార్యాలయంలో శనివారం కలెక్టర్ వెంకటేశ్వర్ అధ్యక్షతన, వీసీ మౌర్య, ఎంఏయూడీ ఓఎస్డీ వెంకటసుబ్బయ్య, ఆర్డీ శ్రీనివాసులు సమక్షంలో తొలి బోర్డు సమావేశం నిర్వహించారు. తుడా ఆధ్వర్యంలో చేపట్టే పలు అభివృద్ధి పనులు, గత ప్రభుత్వంలో తీసుకున్న నిర్ణయాలపై చర్చించారు. 2023-24ఆర్థిక సంవత్సరం ఖాతా నివేదికలను రాష్ట్ర ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్‌తో ఆడిట్ చేయాలని, రేణిగుంట మండలం సూరప్పకశంలో గల 145 ఎకరాల పద్మావతి నగర్ లేఔట్‌లో సీసీ డ్రెయిన్స్ నిర్మాణానికి, విద్యుదీకరణ పనులు చేయడానికి, మహిళా యూనివర్సిటీలో విద్యార్థుల సౌకర్యార్థం రోడ్డు నిర్మాణానికి ఆమోదం తెలిపారు. తుడా టవర్స్ నివాసయోగ్యమైన 2, 3, 4 బెడ్ రూమ్ ప్లాట్ల విక్రయాలపై ఆరా తీశారు. గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్‌లో వాణిజ్య గదులను, 2, 3, 4 ఫ్లోర్లలో కార్యాలయ గదులను విక్రయం లేదా అవసరమైతే లీజుకు కూడా ఇచ్చేందుకు ఆమోదం తెలిపారు. నెల్లూరు-తడ, తడ-శ్రీకాళహస్తి, పుత్తూరు-కడూరు వరకు ఉన్న మూడు ప్రధాన రహదారులకు రోడ్ డెవలప్‌మెంట్ ప్లాన్లను, కన్సల్టెన్సీ ద్వారా చేయటానికి, తుడాలో విలీనమైన ప్రాంతాల మాస్టర్ ప్లాన్ తయారీపై టెండర్లను ఆహ్వానించేందుకు, ఎస్వీయూ పరిధిలో ఆమోదించిన ప్రతిపాదిత మాస్టర్ ప్లాన్ రోడ్లను తొలగించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని తీర్మానించారు. చంద్రగిరి నియోజకవర్గం మామండూరు వద్ద ఎంఐజీ లేఔట్‌ను అభివృద్ధి చేయడంలో సవరణ లేఔట్ ప్లాన్‌ను డీటీసీపీ ఆమోదం కోసం పంపాలని నిర్ణయించారు. రుయాస్పత్రిలో రోడ్లు అభివృద్ధి చేసేందుకు ఆమోదం తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధి పనుల కేటాయింపులో నియమ నిబంధనలు పాటించాలన్నారు. తుడా వీసీ మౌర్య మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగకరమైన పనులు చేపట్టేందుకు బడ్జెట్లో ప్రతిపాదనలు చేసినట్టు చెప్పారు.ఈ సమావేశంలో తుడా ఇన్‌చార్జి సెక్రటరీ కృష్ణారెడ్డి, ఈఈ రవీంద్ర, పీవో దేవికుమారి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేశ్వర్, పక్కన కమిషనర్ మౌర్య

తిరుపతి జిల్లాకు పురస్కారాల పంట

ఈ ఉగాదికి తిరుపతి జిల్లాకు పురస్కారాల పంట పండింది. సాహిత్య, కళా రంగాల్లో విశిష్ట సేవలకు గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే కళారత్న హంస పురస్కారాలు జిల్లాలో ఏడుగురిని వరించాయి. సాహిత్యంలో వి.ఆర్.రాసాని, ఆముదాల మురళి, కంపల్లె రవిచంద్రన్‌లకు ప్రకటించగా, సంగీతంలో ద్వారం లక్ష్మి, సాదుల మునిరత్నంలు కళారత్నలు అందుకోబోతున్నారు. సామాజిక సేవా రంగంలో కిరణ్‌కాంత్ చౌదరికి కళారత్న ప్రకటించారు. నృత్య కళాకారులు ఎస్.ఉషారాణి కూడా ఈ పురస్కారానికి ఎంపికయ్యారు. ఇక ఆకుల మల్లేశ్వరరావు(సాహిత్యం), ముని మల్లికార్జున(సంగీతం), శ్రీవాణి ఎల్లా(సంగీతం), టి.పురుషోత్తం నాయుడు(జర్నలిజం)లు ఉగాది పురస్కారాలు అందుకుంటున్నారు.

- వివరాలు 10లో -

జిల్లాలో ఎనిమిది రోడ్ల అభివృద్ధికి రూ.20.30 కోట్లు

- ఎమ్మెల్యేల అభ్యర్థనపై నిధుల విడుదల -

తిరుపతి, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఎనిమిది ప్రధాన రహదారుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.20.30 కోట్లు కేటాయించింది. అధ్వానంగా ఉన్న ముఖ్యమైన రోడ్లను తక్షణం అభివృద్ధి పరచాల్సిన అవసరముందంటూ ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు చేసిన అభ్యర్థనకు స్పందించిన ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రధాన రోడ్ల అభివృద్ధికి సంబంధించి 86 పనులకు రూ. 200 కోట్లు, స్టేట్ హైవే రోడ్ల అభివృద్ధికి సంబంధించి 139 పనులకు రూ.400 కోట్లు చొప్పున ప్రభుత్వం నిధులు కేటాయించింది. అందులో జిల్లాకు సంబంధించి చంద్రగిరి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట, గూడూరు నియోజకవర్గాలకు చెందిన ఎనిమిది రోడ్ల అభివృద్ధి పనులు ఉన్నాయి. జిల్లా మేజర్ రోడ్లకు సంబంధించి చంద్రగిరి నియోజకవర్గం పెద్దమల్లెల- ఎర్రావారిపాలెం మార్గంలో 7 కిలోమీటర్ల మేరకు, అలాగే ఎర్రావారిపాలెం మండలం ఎల్లమంద నుంచీ ఉస్తికాయల పెంట మీదుగా పించా రోడ్డు వరకూ 7 కిలోమీటర్ల మేరకు మొత్తం 14.93 కిలోమీటర్ల రోడ్డు అభివృద్ధికి రూ.3.80 కోట్లు కేటాయించారు. రాష్ట్ర హైవేలకు సంబంధించి గూడూరు - దుగరాజపట్నం రోడ్డు నుంచీ నిడిగుర్తి రోడ్డు వరకూ 7.60 కిలోమీటర్లు అభివృద్ధి చేయడానికి రూ.3 కోట్లు కేటాయించారు. గూడూరులో మద్రాసు - కోల్‌కతా రోడ్డు నుంచీ బంగాళాఖాతం రోడ్డు వరకూ 3.20 కిలోమీటర్ల రోడ్డు అభివృద్ధికి రూ.1.80 కోట్లు కేటాయించారు. సూళ్లూరుపేటలో ఎంసీ రోడ్డు నుంచీ బే ఆఫ్ బెంగాల్ రోడ్డు వరకూ, అలాగే ఓజిలి - గొల్లపల్లి రోడ్డు వరకూ మొత్తం 8.60 కిలోమీటర్ల అభివృద్ధికి రూ.3.20 కోట్లు కేటాయించారు. భాకరాపేట నుంచీ తలకోన నడుమ 23.60 కిలోమీటర్ల రోడ్డును మెరుగుపరిచేందుకు రూ.6 కోట్లు కేటాయించారు. శ్రీకాళహస్తి-మద్దికండ్రిగ రోడ్డులో 3 కిలోమీటర్ల రోడ్డును బాగుచేయడానికి రూ.2.50 కోట్లు కేటాయించారు. ఈ ఎనిమిది పనుల కింద మొత్తం 61 కిలోమీటర్ల మేర ఎనిమిది రోడ్ల అభివృద్ధి పనులకు గానూ రూ.20.30 కోట్లు కేటాయిస్తూ ఆర్ అండ్ బీ శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

నారావారిపల్లెలో రూఫ్‌టాప్ పనులు పూర్తి

- డిస్కం సీఎండీ కె.సంతోషరావు

తిరుపతి(ఆటోనగర్), మార్చి 29(ఆంధ్రజ్యోతి) : సీఎం చంద్రబాబు స్వగ్రామం నారావారిపల్లె గ్రామంలో వందశాతం రూఫ్‌టాప్ సోలార్ సిస్టమ్ పనులు పూర్తయ్యాయని సదరన్ డిస్కం సీఎండీ కె.సంతోషరావు వెల్లడించారు. చిన్నరామాపురం, రంగంపేట, కందులవారిపల్లి పంచాయతీల్లో 2వేల సోలార్ రూఫ్‌టాప్ సర్వీసులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటికే 70శాతం పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులను పది రోజుల్లో పూర్తి చేస్తామని తెలిపారు. నారావారిపల్లెలో జరుగుతున్న సోలార్ విద్యుత్ రూఫ్‌టాప్ సిస్టమ్ పనులను శనివారం ఆయన పరిశీలించారు. సదరన్ డిస్కం పరిధిలో పెరుగుతున్న విద్యుత్ వినియోగాన్ని దృష్టిలో ఉంచుకుని సోలార్ విద్యుత్‌ను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నారావారిపల్లిలో ఆర్‌డీఎస్ఎస్ పథకం కింద విద్యుత్ లైన్ల ఏర్పాట్లు, ఇండోర్ సబ్‌స్టేషన్ పనులను కూడా త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి సర్కిల్ ఎస్ఈ పి.సురేంద్రనాయుడు, ఈఈ చిన్నరెడ్డప్ప, నిర్మాణాల విభాగం ఈఈ పి.బాలాజీ, ఈఈ టెక్నికల్ వాసవీలత పాల్గొన్నారు.



నారావారిపల్లిలో సోలార్ విద్యుత్ పనులను పరిశీలిస్తున్న సంతోషరావు

చంద్రగిరి

సుందరరాజస్వామికి ఆభరణాల వితరణ

తిరుచానూరు, మార్చి 29(ఆంధ్రజ్యోతి): సుందర రాజస్వామి శనివారం బంగారు తిరుచ్చిపై కొలువుదీరి తిరుమాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. స్వామివారి జన్మనక్షత్రం ఉత్తరాబాద్ర పురస్కరించుకుని ఆలయంలో అర్చకులు విశేష పూజాధికార్యక్రమాలు నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన మురళీకృష్ణ అనే దాత సుందరరాజస్వామి ఉత్సవర్లకు బంగారు తాపడంతో తయారుచేసిన రూ.7లక్షలు విలువైన పాదుకలు, కిరీటం, అభయహస్తాలు, కవచాలు తదితర వాటిని అందజేశారు.

ఉత్సాహంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

తిరుపతి(నేరవిభాగం), మార్చి 29(ఆంధ్రజ్యోతి): మధురానగర్‌లో శనివారం టీడీపీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, తిరుపతి పార్లమెంటు టీడీపీ అధికార ప్రతినిధి ఊట్ల సురేంద్రనాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగుర వేశారు. టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

పాస్‌పోర్టుల క్లియరెన్సుకు 5న ప్రత్యేక డ్రైవ్

తిరుపతి(నేరవిభాగం), మార్చి 29(ఆంధ్రజ్యోతి): వేసవి రద్దీని దృష్టిలో ఉంచుకుని పాస్‌పోర్టులు క్లియరెన్సు కోసం తిరుపతి పాస్‌పోర్టు కార్యాలయంలో ఏప్రిల్ 5న ప్రత్యేక డ్రైవ్ నిర్వహించను న్నారు. ఈ మేరకు విజయవాడ ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారి శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు.

రైతులకు వ్యవసాయ పనిముట్ల పంపిణీ



వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నాని

రామచంద్రాపురం, మార్చి 29(ఆంధ్రజ్యోతి): వ్యవసాయ యంత్రాలు, పనిముట్ల పంపిణీలో ఆర్‌సీపురం మండలం రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచిందని జిల్లా వ్యవసాయాశాఖ అధికారి ప్రసాద్‌రావు చెప్పారు. మండలకేంద్రంలో శనివారం ఎమ్మెల్యే నాని రైతులకు వ్యవసాయ యంత్రాలను పంపిణీ చేశారు. నాని మాట్లాడుతూ టీడీపీ పాలనలో రైతులకు వ్యవసాయ పరికరాలను 90శాతంరాయితీలో అందజేస్తే, జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అన్నిరద్దు చేసిందన్నారు.మండలంలో రూ.3కోట్లతో సిమెంటురోడ్డు, కుంటలు, పూడికతీత పనుల చేస్తున్నామన్నారు. టీడీపీ మండలాధ్యక్షుడు తిరుమలరెడ్డి, జిల్లా నాయకులు కేశవులునాయుడు, చిన్నబాబు, జనార్దనచౌదరి, నరసింహారెడ్డి, తహసీల్దారు వెంకటరమణ, ఎంపీడీవో ఇందిరమ్మ,ఏవో స్రవంతి పాల్గొన్నారు.

జీవనోపాధి రుణాల ద్వారా అభివృద్ధి సాధించాలి

తిరుపతిరూరల్, మార్చి29(ఆంధ్రజ్యోతి): మహిళా సంఘాల సభ్యులు తీసుకునే రుణాల ద్వారా సామాజిక, ఆర్థికాభివృద్ధిని సాధించాలని డీఆర్‌డీఏ పీడీ శోభన్‌బాబు సూచించారు. రూరల్ మండల సమాఖ్య కార్యాలయంలో శనివారం వార్షిక రుణ, జీవనోపాధి ప్రణాళికపై ఎన్యుమరేటర్లు, వీఓఏలకి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ గ్రామసమాఖ్య పరిధిలోని సంఘాలను అనుసరించి ఐదు సంఘాలకు కలిపి ఒక ఎన్యుమరేటర్‌ని ఎంపిక చేశామన్నారు.. డీపీఎం ఐబీ వెంకటేష్, ఏపీఎం పత్తిపాటి నాగేశ్వరరావు, సీసీలు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పంచాయతీ వేలం

చంద్రగిరి, మార్చి 29(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని పంచాయతీలో బహిరంగ వేలం శనివారం ప్రశాంతంగా జరిగింది. సర్పంచ్ రూపారామ్మూర్తి అధ్యక్షతన వారపు సంత, కసాయి మార్కెట్ ప్రవేటు బస్టాండుకు బహిరంగ వేలం నిర్వహించారు. వారపు సంత రూ.2,44,000, కసాయి మార్కెట్ రూ.2,42,000, ప్రయివేటు బస్టాండు రూ.7,61,000లకు పాడుకొన్నారు. ఎంపీడీవో వెంకటరత్నం మాట్లాడుతూ పాటదారులు నిబంధనల మేరకు నిర్ణయించిన ధరలను పన్నులు వసూలు చేయాలన్నారు. పంచాయతీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు

పాకాల, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): రంజాన్ దీక్షలను పురస్కరించుకొని ముస్లింలకు ఎమ్మెల్యే పులివర్తి నాని శనివారం దామలచెరువు షాదీ మహల్‌లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. వారితో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఉపవాసదీక్ష విరమించినవారికి పండ్లు పంపిణీ చేశారు. ఇఫ్తార్ విందులో ఆయన స్వయంగా వడ్డించారు.

నేడు ఉగాది కవి సమ్మేళనం

తిరుమల, మార్చి29(ఆంధ్రజ్యోతి): ఉగాది సందర్భంగా తిరుమలలోని నాదనీరాజనం వేదికపై శనివారం మధ్యాహ్నం 12 గంటలకు కవి సమ్మేళన కార్యక్రమం జరుగనుంది. ఏడుగురు కవులతో ఈకార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

కలసికట్టుగా అభివృద్ధికి కృషి

తిరుపతి రూరల్, మార్చి29(ఆంధ్రజ్యోతి): అధికారులు, ప్రజాప్రతినిధులు కలసి కట్టుగా పనిచేసి అభివృద్ధిని సాధించుకుందామని ఎంపీపీ మూలం చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..వేసవిలో నీటిఎద్దడి దృష్టిలో ఉంచుకుని ముందుగానే ప్రణాళికలు రూపొందించి చర్యలు చేపట్టాలన్నారు. ఎంపీడీవో రామచంద్ర మాట్లాడుతూ నిధుల విషయంలో సర్పంచ్, సెక్రటరీలు సమిష్టిగా నిర్ణయం తీసుకుని అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. కొత్త ఎంపీపీని పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు సత్కరించారు.

ఘనంగా టీడీపీ ఆవిర్భావదిన వేడుకలు



చిన్నగొట్టిగల్లులో కేక్ కట్ చేస్తున్న టీడీపీ నాయకులు



పార్టీ నాయకుడికి కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే నాని

తిరుచానూరు, మార్చి 29(ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దిన వేడుకలు శనివారం రఘునాథ రిసార్ట్‌లోని ఆ పార్టీ కార్యాలయంలో జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడే నినాదంతో మహానేత ఎన్టీరామారావు టీడీపీని స్థాపించి తక్కువ వ్యవధిలోనే అధికారంలోకి తెచ్చారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అదే స్ఫూర్తితో రాష్ట్రాభివృద్ధి కోసం విప్లవాత్మక మార్పులు తీసుకువస్తున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు అమిలినేని మధు, ఈశ్వరరెడ్డి, మధుశేఖర్, కత్తి సుధ, కిషోర్‌రెడ్డి, శ్రీధర్‌నాయుడు, మోహన్ చౌదరి, కళావతి, మునికృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. **ఖాకరాపేట:** చిన్నగొట్టిగల్లు మండలంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు బెల్లంకొండ మురళీ, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ శివకుమార్ ఆధ్వర్యంలో టీడీపీ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో తెలుగు మహిళా అధ్యక్షురాలు చిట్టెమ్మ, వైఎస్-ఎంపీపీ సునీత, ఎంపీటీసీ విజయ్ కుమారి, ఆర్వీ రమణారెడ్డి, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **ఎర్రావారిపాలెం:** నెరబైలు,కూరపర్తివారిపల్లె, బోడేవాండ్లపల్లె, కోటకాడపల్లె, ఉస్తికాయల పెంట, ఎల్లమంద, చింతగుంట, ఎర్రావారిపాలెం,ఉదయమాణిక్యం,కమళ్ళ పంచాయతాల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పార్టీ జెండా ఎగుర వేశారు. నాయకులు దేశిరెడ్డి రఘునాథ, మహేష్ నాయుడు, చిట్టిబాబు నాయుడు పాల్గొన్నారు.**చంద్రగిరి:** పట్టణంలోని టవర్ క్లాక్ వద్ద టీడీపీ మండలాధ్యక్షుడు సుబ్రమణ్యంనాయుడు ఆధ్వర్యంలోఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించి, కేక్ కట్ చేసి పంచిపెట్టారు. పార్టీ నాయకులు రమేష్‌రెడ్డి, శివకోటిరెడ్డి, గౌస్‌బాషా, బాలకృష్ణమూర్తి, కొండూరు ప్రవీణ్‌కుమార్, మొక్కల చంద్రశేఖర్‌రెడ్డి, రాజులగారి వినోద్ పాల్గొన్నారు. **రామచంద్రాపురం:** నడవలూరు, ఎస్ఆర్ కమ్మపల్లిలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే నాని హాజరయ్యారు. ఆర్వోప్లాంట్‌ను, కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.**పాకాల:** మండలంలో టీడీపీ శ్రేణులు తమ పార్టీ ఆవిర్భావ దిన వేడుకలను నిర్వహించుకున్నారు. **తిరుపతి రూరల్:** తిరుపతి రూరల్ మండలంలోని పలు పంచాయతీల్లో టీడీపీ ఆవిర్భావదినోత్సవాన్ని నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పుష్పాలతో నివాళి అర్పించారు. పార్టీజెండాను ఆవిష్కరించారు.

పెన్షన్లపై వైసీపీ నాయకుల దుష్ప్రచారం: టీడీపీ



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

చంద్రగిరి, మార్చి 29(ఆంధ్రజ్యోతి): పెన్షన్లకు సంబంధించి ప్రజలను తప్పుదోవ పట్టించుకోవడానికి వైసీపీ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని టీడీపీ మండలాధ్యక్షుడు సుబ్రమణ్యంనాయుడు విమర్శించారు. శనివారం టీడీపీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దొడ్డిదారిన పెన్షన్లు పొందుతున్న వారిని తొలగించడానికి, అర్హులకు పారదర్శకంగా ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఈక్రమంలోనే అంగ వైకల్య పెన్షనర్ల సర్టిఫికేట్ల వేరిఫికేషన్ జరుగుతుంతోందన్నారు తెలిపారు. వైసీపీ నాయకులు తమ బ్లూ మీడియా ద్వారా ఈ ప్రక్రియపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో అంగ వైకల్యం లేకపోయినా సర్టిఫికేట్లు పొంది ఇష్టారాజ్యంగా పెన్షన్లు తీసుకున్నాడన్నారు. ఎం.కొంగరవారిపల్లె పంచాయతీ వైసీపీ సర్పంచ్, ఆమె భర్త కూడా ఇదేతరహాలో పెన్షన్లు పొందుతున్నారన్నారు. టీడీపీ నాయకులు రమేష్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, గౌస్‌బాషా, బాలకృష్ణమూర్తి, ధనంజయరెడ్డి పాల్గొన్నారు.

క్యాలెండరు ఆవిష్కరణ

తిరుపతి రూరల్, మార్చి29(ఆంధ్రజ్యోతి): ఉగాది పురస్కరించుకుని హిందూ ఉపాధ్యాయసమితి ఆధ్వర్యంలో రూపొందించిన విశ్వావసునామ క్యాలెండరును శనివారం ఆవిష్కరించారు. కేవీఆర్ జువెలర్స్‌సంస్థ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో డీవైఈవో బాలాజీ, సమితి జాతీయ అధ్యక్షుడు మహేష్ డేగల, కిరణ్, రమాదేవి పాల్గొన్నారు.

సోమవారం పీజీఆర్ఎస్ రద్దు

తిరుపతి(నేరవిభాగం), మార్చి 29(ఆంధ్రజ్యోతి): రంజాన్ పండుగ సంధర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం జరగనున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు చేసినట్లు ఎస్పీ హర్షవర్దన రాజు ఒక ప్రకటనలో తెలిపారు.

ముత్యాలపందిరిలో శ్రీరామచంద్రమూర్తి



తిరుపతి(టీటీడీ), మార్చి 29(ఆంధ్రజ్యోతి): బ్రహ్మోత్సవాల్లో భాగంగా కోదండరామస్వామి వారు శనివారం ఉదయం సింహ వాహనంపై, రాత్రి ముత్యపుపందిరి వాహనంపై కొలువుదీరి భక్తులను అనుగ్రహించారు. వాహన సేవల ముందు కళాకారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్ స్వామి, చిన్న జీయర్ స్వామి, ఆలయ డిప్యూటీ ఈవో నాగరత్న, ఏఈవో రవి, సూపరింటెండెంట్ మునిశంకర్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సురేష్, భక్తులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ



పారిశుధ్య కార్మికులకు దుస్తులు అందజేస్తున్న ఆర్సీ మునికృష్ణ, ఇతర నాయకులు

తిరుపతి, మార్చి29(ఆంధ్రజ్యోతి): టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ ఆధ్వర్యంలో శనివారం రైల్వే కాలనీ వద్ద ఘనంగా జరిగాయి. ఆ పార్టీ పార్లమెటరీ అధికార ప్రతినిధి ఊట్ల సురేంద్ర నాయుడు. ఆర్సీ శ్రీనివాస్, ఎస్వీఎం శ్రీధర్‌తో కలిసి కాలనీలో పార్టీ జెండా ఆవిష్కరించారు. దివంగత ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం 35వ డివిజన్ పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శంకర్. రమణ, రవితేజ నాయుడు, శంకర్‌యాదవ్, ఉదయ్, లక్ష్మి, మణినాయుడు, చంద్ర రెడ్డి, సుజాత, పెంచలయ్య, వెంకటరెడ్డి, హరి, రమణ, కొండమ్మ, లీల, లక్ష్మమ్మలు పాల్గొన్నారు.

వాటాదారులు సహకరిస్తే డివిడెండ్స్ చెల్లిస్తాం

తిరుపతి (ఆటోనగర్),మార్చి 29(ఆంధ్రజ్యోతి): తిరుపతి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ వాటాదారులు సహకరిస్తే డివిడెండ్లు చెల్లిస్తామని ఆ బ్యాంక్ ఛైర్మన్ కేతం జయచంద్రారెడ్డి వెల్లడించారు. తిరుపతి ప్రధాన కార్యాలయం ప్రాంగణంలో శనివారం మహాజన సభ జరిగింది. సభలో ఆయన మాట్లాడుతూ తాము అధికారంలోకి వచ్చినప్పటి నుంచి 22 శాతం ఉన్న మొండి బకాయిలను 5.6 శాతానికి తగ్గించామన్నారు. దీంతో ఆర్‌బిఐ 2023-24వార్షికానికి సంబంధించి డివిడెండ్లను చెల్లించేందుకు అనుమతులు ఇచ్చిందన్నారు. బ్యాంకులో 63వేల మంది వాటాదారులు ఉన్నారని, మహాజన సభకు 6,300 మంది హాజరై ఆమోదం తెలిపిన అనంతరం డివిడెండ్లను చెల్లించాలనే నిబంధన విధించిందన్నారు. అయితే మహాజన సభకు కేవలం వంద 150 మంది మాత్రమే హాజరు కావడంతో కోరం లేని కారణంగా వాయిదాలు పడడంతో డివిడెండ్లు చెల్లించలేక పోతున్నామన్నారు. కోరం లేని కారణంగా సభను రద్దు చేస్తున్నట్లు ఎండి శివకుమార్‌రెడ్డి ప్రకటించారు. సభలో వైస్ ఛైర్మన్ వాసుదేవయాదవ్, డైరెక్టర్లు నాదమునిరెడ్డి, సురేష్‌కుమార్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, అమరనాథరెడ్డి, ఖాసింమహ్మద్, ప్రొఫెషల్ డైరెక్టర్లు వెంకటేశరెడ్డి, మునిబాల సుబ్రమణ్యం పాల్గొన్నారు.

ప్రజాదర్బార్ విజయవంతం

76 వినతులు రాక ● త్వరలో డివిజన్‌బాట ● ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు


ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

తిరుపతి అర్బన్, మార్చి 29(ఆంధ్రజ్యోతి): స్థానిక ఎన్జీవో కాలనీలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తన కార్యాలయంలో శనివారం తొలిసారిగా నిర్వహించిన ప్రజాదర్బార్ విజయవంతమైంది. ఉదయం 9.30గంటల నుంచి ప్రజలు రావడం మొదలైంది. అయితే ప్రకటించిన సమయానికి కంటే రెండు గంటల ఆలస్యంగా ప్రజాదర్బార్ ఆరంభమైంది. 11గంటలకు ఎమ్మెల్యే రావడంతో ప్రజలు ఆయన వద్దకు ఎగబడ్డారు. వారి నుంచి ఆయన వినతులు స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలను ఆయనతో చెప్పుకున్నారు. ఆయన కూడా ప్రజల సమస్యలను సావధానంగా విన్నారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించారు. తగిన న్యాయం చేస్తామని అందరికీ హామీ ఇచ్చారు. కొన్ని సమస్యలపై అప్పటికప్పుడే ఫోన్ ద్వారా అధికారులతో మాట్లాడి తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. మొత్తం 76 వినతులు రాగా అందులో నగరపాలక సంస్థకు సంబంధించి 33, రెవెన్యూ విభాగానికి 14, టీటీడీ, దేవదాయశాఖకు 8, పోలీసుశాఖకు 3, నీటిపారుదలశాఖకు ఒకటి, ఇతర సమస్యలపై 17 వినతులు అందాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాదర్బార్ ఇకపై ప్రతి శనివారం నిర్వహిస్తామన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా వీక్షించేందుకు త్వరలో డివిజన్ బాట కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ అమరయ్య, డిప్యూటీ తహసీల్దార్ రామచంద్రయ్య, ఎస్పీడీసీఎల్ ఏడీ రామాంజనేయులు, జనసేన నగరాధ్యక్షుడు రాజారెడ్డి, మహేష్‌యాదవ్, కార్పొరేటర్లు, ఇతర నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

రుయా అభివృద్ధికి కలెక్టర్ సేవలు భేష్

తిరుపతి(కలెక్టరేట్), మార్చి 29(ఆంధ్రజ్యోతి): కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద రుయా ఆస్పత్రి అభివృద్ధికి దాతల నుంచి నిధులు తీసుకురావడంలో కలెక్టర్ వెంకటేశ్వర్ సేవలు భేష్ అని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ అన్నారు. శనివారం కలెక్టర్ వెంకటేశ్వర్‌ను దుశ్శాలువాతో సన్మానించి అభినందించారు. రుయా ఆస్పత్రి అభివృద్ధి కోసం ఆర్‌ఈసీ ఫౌండేషన్ నుంచి రూ.5.25కోట్లు దాతల నుంచి నిధులు తీసుకురావడం అభినందనీయమన్నారు.

ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

తిరుపతి అర్బన్, మార్చి 29(ఆంధ్రజ్యోతి): నగర శివారు ప్రాంతమైన సప్తగిరికాలనీ పంచాయతీలోని వెంకటేశ్వరకాలనీలో వినాయకస్వామి గుడి వద్ద టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. దివంగత ఎన్టీ రామారావు చిత్రపటాన్ని ఏర్పాటు చేసి నివాళి అర్పించారు. అనంతరం జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గం బీసీసెల్ ఉపాధ్యక్షులు పాలముంతల సుబ్బుయాదవ్, సప్తగిరికాలనీ పంచాయతీ టీడీపీ అధ్యక్షుడు జడారెడ్డి భాస్కర్‌రెడ్డి, అల్లాబాషా, మాతయ్య, సుబ్బమ్మ, దేవిక, మణి తదితరులు పాల్గొన్నారు. ● మంగళం క్వార్టర్స్‌లో జరిగిన టీడీపీ ఆవిర్భావ వేడుకల్లో శ్రీనివాసులయాదవ్, పెరుగు భాస్కర్‌రెడ్డి, సురేష్‌నాయుడు పాల్గొన్నారు.

పండుగలా టీడీపీ ఆవిర్భావ వేడుకలు


టౌన్‌క్లబ్ వద్ద టీడీపీ సంబరాల్లో పాల్గొన్న సుగుణమ్మ, నరసింహయాదవ్, ఆర్సీ.మునికృష్ణ తదితరులు

తిరుపతి, మార్చి29(ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నగరంలో వాడవాడలా పండుగలా జరిగాయి. నగరంలోని 50 డివిజన్లలో టీడీపీ జెండా రెపరెపలాడింది. పార్టీ వ్యవస్థాపకుడు దివంగత ఎన్టీఆర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి నివాళులు అర్పించాయి. టౌన్‌క్లబ్ వద్దగల ఎన్టీఆర్ విగ్రహానికి పార్టీశ్రేణులు పెద్దఎత్తున పాలాభిషేకం చేశాయి. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, నరసింహయాదవ్, ఆర్సీ మునికృష్ణ, నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ రుద్రకోటి సదాశివం పాల్గొన్నారు.

● రేణిగుంట రోడ్డులోని తిరుపతి పార్లమెంటు కార్యాలయంలో యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఆర్సీ మునిక్రిష్ణ, శ్రీధర్ వర్మ, డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, పులిగోరు మురళీకృష్ణారెడ్డి, ఊట్ల సురేంద్రనాయుడు, దంపూరి భాస్కర్, చినబాబు, మహేష్ యాదవ్, కృష్ణయాదవ్, రుద్రకోటి సదాశివం, రవిశంకర్ యాదవ్, సింధూజ, అనిత, ఆర్సీ శ్రీనివాస్, చెంబకూరు రాజయ్య, కరాటే చంద్ర తదితరులు పాల్గొన్నారు. ● 36వ డివిజన్లో టీడీపీ ఆవిర్భావ వేడుకలు జరిగాయి. చిత్తూరు రవిశంకర్ యాదవ్ (సుబ్బు యాదవ్), ఆవుల రవిశంకర్ యాదవ్, ఆముదాల తులసీరాం, బుజ్జి, కృష్ణయాదవ్, శ్రీనివాస్ యాదవ్, అబ్దుల్లా, యాసిన్, గౌస్‌బాషా, ప్రేమ్, మునిరాయల్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమల ఘటనలపై మౌనమేల?

టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి

తిరుపతి(జీవకోన), మార్చి 29(ఆంధ్రజ్యోతి): తిరుమలలో వరుసగా వివాదాస్పద ఘటనలు చోటు చేసుకుంటున్నా సీఎం చంద్రబాబు, డీసీఎం పవన్‌కల్యాణ్ ఎందుకు మౌనంగా ఉన్నారని టీటీడీ మాజీ ఛైర్మన్, వైసీపీ జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకరరెడ్డి ప్రశ్నించారు. శనివారం తన నివాసం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తిరుమలలోని పాపవినాశనం డ్యామ్‌లో బోటు షికారు ట్రయల్ రన్ చేస్తే కూంబింగ్ కోసమని అటవీశాఖ అధికారి చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. 15 రోజుల ముందు ఆలయ సమీపంలో మద్యం మత్తులో యువకుడు హల్‌చల్ చేశాడని, శుక్రవారం బాలాజీనగర్‌లో పోలీసులు మద్యం పట్టుకున్నారని గుర్తుచేశారు. వీటిపై ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు.

పాస్టర్ ప్రవీణ్‌కు కొవ్వొత్తులతో నివాళి

తిరుపతి అర్బన్, మార్చి 29(ఆంధ్రజ్యోతి): పాస్టర్ ప్రవీణ్ మృతి పట్ల తిరుపతి యునైటెడ్ క్రిస్టియన్ చర్చస్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం కొవ్వొత్తులతో నివాళి అర్పించారు. స్థానిక వెస్ట్‌చర్చ్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తిరుపతిలోని అన్ని క్రైస్తవ సంఘాలు, ఏపీ బిషప్ కౌన్సిల్ ఛైర్మన్ డాక్టర్ వై.ప్రవీణ్, పాస్టర్ అరుల్‌అరుసు, ఈస్ట్ పారీస్ పాస్టర్లు బెంజిమన్, వెస్ట్‌చర్చ్ పాస్టర్ జాన్సన్, దేవదానం, లాజర్, ఉమాపతి, దిలీప్‌కుమార్, రాజేష్, అమర్‌దేవ్, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గజేంద్ర



తిరుపతి(నేరవిభాగం), మార్చి 29 (ఆంధ్రజ్యోతి): తిరుపతి బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా గొట్టి గజేంద్ర ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షునిగా ఓరుగంటి మునెయ్య, ప్రధాన కార్యదర్శిగా విద్యానాథరెడ్డి, మహిళా న్యాయవాదుల ప్రతినిధిగా కోమలాదేవి గెలుపొందారు. సంయుక్త కార్యదర్శిగా చంద్రమోహన్, కోశాధి కారిగా రాజేష్, గ్రంథాలయ కార్యదర్శిగా వి.సునీల్‌కుమార్, క్రీడలు, సాంస్కృతిక కార్యదర్శిగా నాగరాజులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

2న విశ్వంలో పాలిటెక్నిక్ మోడల్ ఎంట్రెన్స్‌టెస్ట్

తిరుపతి(విద్య),మార్చి29(ఆంధ్రజ్యోతి): పాలిటెక్నిక్, ఏపీఆర్‌జేసీ మోడల్ ఎంట్రెన్స్ టెస్ట్, అవగాహనా సదస్సు స్థానిక వరదరాజ నగర్‌లోని విశ్వం పాఠశాలలో ఏప్రిల్ 2వ తేదీన జరుగనుందని విశ్వం విద్యాసంస్థల అధినేత శనివారం పేర్కొన్నారు. వివరాలకు 8688888802, 9399976999 నంబర్లలో సంప్రదించవచ్చు.

ఆడిట్ అధికారి బాధ్యతల స్వీకరణ

తిరుపతి(కలెక్టరేట్), మార్చి 29(ఆంధ్రజ్యోతి): తిరుపతి జిల్లా ఆడిట్ అధికారిగా చరణ్ రుద్రరాజుశనివారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ వెంకటేశ్వర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

'వంద కేజీల చెత్త ఉంటే మీదే బాధ్యత'

తిరుపతి, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): నగరంలో ఎవరైతే 100 కేజీల కంటే ఎక్కువ చెత్తని ఉత్పత్తి చేస్తున్నారో వారంతా తడిచెత్తను వాళ్ల పరిధిలోనే కంపోస్ట్ ఎరువుగా మార్చుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పేర్కొన్నారు. శనివారం నగరంలోని పలు ప్రాంతా ల్లో హెల్త్, ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, అధికారులతో కలసి పారిశుధ్య పనులను పరిశీలించారు. ప్రజలు పారిశుధ్య సిబ్బందికి సహకరించాలని కోరారు.

భక్తి ముందు ఎండ ఓడిపోయింది!





ఎండ భగభగా మండుతోంది. చెమటలు కారిపోతున్నాయి. అప్పుడే దర్శనం చేసుకుని బయటకు వచ్చారు బెంగళూరుకు చెందిన ఒక కుటుంబం. వీల్‌చైర్‌కే పరిమతమైన తల్లి. కూడదీసుకుంటూ నడుస్తున్న తండ్రి. ఇద్దరినీ గుడి ఎదురుగా జర్మన్ షెడ్ నీడలో ఉంచి, ఆ కొడుకూ కోడలూ లడ్డూల కోసం వెళ్లారు. తదేకంగా గోపురాన్నే చూస్తున్న ఆమె, భర్తను ఒక కోరిక కోరింది. 'మళ్లీ తిరిగి వస్తామో.. లేదో.. ఇంకొక్కసారి ఆ సామికి దణ్ణం పెట్టుకోవాలని ఉందయ్యా' అని. అతను తలెత్తి ఒక్క క్షణం నిప్పులు కురుస్తున్న ఆకాశంకేసి చూశాడు. ఆ వెంటనే, 'పద వెళ్దాం' అన్నాడు. వీల్ చైర్‌ను తోసుకుంటూ గోపురం వైపు కదిలాడు. పైన ఎండ.. పాదాలు మాడిపోతున్నాయి. అలిసిపోతూ, ఆగుతూ.. మునివేళ్ల మీద నడుస్తూ వీల్‌చైర్‌ను గొల్ల మండపం దగ్గరకు తీసుకువెళ్లాడు. అక్కడ గుడికి అభిముఖంగా ఇద్దరూ నేల మీద సాష్టంగపడి దణ్ణం పెట్టుకున్నారు. తడి కళ్లతో ఆమె భర్తను చూసింది. అతను సంతృప్తిగా నవ్వాడు. 90లకు దగ్గరవుతున్న వయసు వారిది. 58 ఏళ్ల దాంపత్య బంధం బలం అది. వారి భక్తి ముందు సూర్యుడు కూడా తల వంచాడు కదా అని ఆ వృద్ధ జంటను చూసిన వారు అనుకున్నారు. - తిరుమల, ఆంధ్రజ్యోతి





మోషేన్‌రాజు - తరుణ్‌భాస్కర్, ఈషా రెబ్బా

శ్రీవారి సేవలో ప్రముఖులు

తిరుమల శ్రీవారిని శనివారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఏపీ శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు, సినీ దర్శకుడు తరుణ్‌భాస్కర్, హీరోయిన్ ఈషా రెబ్బా ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో ఆలయంలోకి వెళ్లి శ్రీవారిని దర్శించుకున్నారు.

- తిరుమల, ఆంధ్రజ్యోతి

సర్వదర్శనానికి 8 గంటలు

తిరుమల వేంకటేశ్వరస్వామి దర్శనానికి 8 గంటల సమయం పడుతోంది. శనివారం సాయంత్రం 5 గంటల వరకు ఉన్న సమాచారం మేరకు వైకుంఠం క్యూకాంప్లెక్స్2లో 15 కంపార్టుమెంట్లలో సర్వదర్శన భక్తులు, వైకుంఠం క్యూకాంప్లెక్స్1లో 5 కంపార్టుమెంట్లలో టైంస్లాట్ భక్తులు వేచి ఉన్నారు.

గురువారం హుండీ ఆదాయం: రూ.4.15 కోట్లు

శుక్రవారం శ్రీవారిని దర్శించుకున్న భక్తులు: 65,569

తలనీలాలు సమర్పించినవారు: 21,780



జిల్లాకు ఉగాది పురస్కారాల పంట

రాష్ట్ర ప్రభుత్వం సాహిత్య, కళా రంగ ప్రముఖులకు శనివారం ప్రకటించిన కళారత్న (హంస), ఉగాది పురస్కారాలు జిల్లాలో 11 మందిని వరించాయి. ఆదివారం విజయవాడలో నిర్వహించే ఉగాది కార్యక్రమంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా వీరు పురస్కారాలను అందుకోబోతున్నారు. కళా రత్న పురస్కార గ్రహీతలకు రూ.50 వేల నగదుతోపాటూ హంస ప్రతిమ అందజేస్తారు. ఉగాది పురస్కార గ్రహీతలకు రూ.10వేల నగదు, సర్టిఫికెట్‌తో సత్కరిస్తారు.

- తిరుపతి (విశ్వవిద్యాలయాలు), ఆంధ్రజ్యోతి

ఆముదాల మురళి



తవణంపల్లె మండలం అత్తిమాకులపల్లెలో 1975లో పుట్టారు. కర్ణాటకలోని ముక్త విశ్వవిద్యాలయం నుంచీ సంస్కృతంలో పీజీ పూర్తి చేశారు. 200 అష్టావధానాలు, 3 శతావధానాలు చేశారు. అవధాన కళానిధి, అవధాన శేఖర, అవధాన రత్నాకర బిరుదులు పొందారు. సుమారు 15 పుస్తకాలు రాశారు.

డాక్టర్ వీఆర్ రాసాని



ఎస్వీ ఆర్ట్స్ కాలేజీ తెలుగు అధ్యాపకుడిగా పదవీ విరమణ పొందారు. కథ, నవల, నాటక రచయితగా ప్రసిద్ధులు. 1957లో పులిచెర్ల మండలం కురవపల్లెలో పుట్టారు. మెరవణి, పయనం, మాపూరి కథలు, మహాన్నుభావుడు మా నామాల సాయిబు వంటి కథా సంపుటాలు ప్రచురించారు. చీకటిరాజ్యం, పరస, స్వప్నజీవి, ఆదియోధుడు, ఏడోగ్రహం, వలస, ముద్ర, చీకటిముడులు, బతుకాట నవలలు రాశారు.

కంపల్లె రవిచంద్రన్



టీటీడీ సప్తగిరి మాసపత్రిలో ఉపసంపాదకుడిగా పనిచేస్తున్నారు. సినిమా రంగానికి సంబంధించి అనేక పుస్తకాలు రాశారు. కాశీఖండానికి సరళవచనం, మహాభారతోపన్యాసాలు (వ్యాససంపుటి), అంతా రామమయం సహృదయ రవిచంద్రిక, తిరుప్పావై - తిరువెంబావై వ్యాఖ్య, శ్రీకృష్ణశ్శరణం మమ, వల్లభాచార్య రచన సుమధురకు వ్యాఖ్య, వంగిపూడి పద్య కావ్యానికి గో కలాపం పేరుతో వ్యాఖ్య, సంకుసాల నృశింహ కవి కవికర్ణరయానసయానికి వ్యాఖ్య రాశారు.

డాక్టర్ ఎస్.ఉషారాణి

ఎస్వీ సంగీత, నృత్య కళాశాలలో కూచిపూడి అధ్యాపకురాలిగా ఉన్నారు. యక్షగానంపై ప్రొఫెసర్ చిగిచెర్ల కృష్ణారెడ్డి పర్యవేక్షణలో 2004లో పరిశోధన చేశారు. దూరదర్శన్ ఏ-గ్రేడ్ ఆర్టిస్టుగా ఉన్నారు. ఎస్వీబీసీ ఛానల్‌లో అనేక కార్యక్రమాలకు కొరియోగ్రఫీ చేశారు. భగవద్గీత - నృత్య రీతి పుస్తకాన్ని రాశారు.



ద్వారం లక్ష్మి

ద్వారం లక్ష్మి శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయ సంగీత, నృత్య విభాగంలో అధ్యాపకులుగా ఉన్నారు. కర్ణాటక, లలిత సంగీత, హిందూస్థానా భజన్స్ గానం చేయడంలో మేటి. పద్మశ్రీ ద్వారం వెంకటస్వామి నాయుడు మనుమరాలు ఈమె. సంగీత విద్యను పద్మవిభూషణ్ ఎంఎల్ వసంతకుమారి, పెమ్మరాజు సూర్యారావు వద్ద నేర్చుకున్నారు. దేశ, విదేశాల్లో నాలుగు వేలకు పైగా సంగీత కచేరీలు చేశారు.



కిరణ్‌క్రాంత్ చౌదరి

కిరణ్‌క్రాంత్ చౌదరి శిల్ప కళపై డీ.లిట్ డిగ్రీ పూర్తి చేశారు. ఎస్వీయూ ఆర్కియాలజీ విభాగంలో ప్రొఫెసర్‌గా, ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా, ఫ్యాకల్టీ డీన్‌గా, యూజీసీ ఎమిరటస్ ప్రొఫెసర్‌గా చేశారు. అనేక జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో కళా సంబంధమైన అంశాలపై పరిశోధనా పత్రాలు సమర్పించారు. ఇప్పటి వరకూ 18 పుస్తకాలు రాశారు. 9 పుస్తకాలకు సంపాదకత్వం వహించారు. 120 వ్యాసాలు ప్రముఖ జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయి.



సాధుల మునిరత్నం

సంగీత కుటుంబ నేపథ్యం నుంచీ వచ్చారు. ఎస్వీ సంగీత, నృత్య కళాశాలలో సంగీత రంగంలో డిప్లొమో చేశారు. 1993లో టీటీడీలో చేరి 30 ఏళ్లకు పైగా నాదస్వర విద్వాంసులుగా పనిచేశారు. నేషనల్ ఏ-గ్రేడ్ కళాకారులుగా గుర్తింపు పొందారు. గిన్నిస్ వరల్డ్ రికార్డు కూడా సృష్టించారు.



ప్రతిభకు పట్టం.. ఉగాది పురస్కారాలు



ఆకుల మల్లేశ్వరరావు: ఐబీఎస్ (ఇండియన్ బ్రాడ్ కాస్టింగ్ సర్వీస్)లో స్టేషన్ డైరెక్టర్ (ఏఐఆర్)లో పనిచేశారు. హిందీలో ఎంఏ, సంస్కృత ఆంగ్ల యోగాలో పీజీ డిప్లొమా పూర్తి చేశారు. హిందీ, తెలుగులో ఏడు పుస్తకాలను రచించారు.



ముని మల్లికార్జున: కర్ణాటిక్ మ్యూజిక్ డోలులో సర్టిఫికెట్ కోర్సు, శ్రీపొట్టి శ్రీరాములు యూనివర్సిటీ నుంచి డిప్లొమా ఇన్ డోలు పూర్తి చేసి శ్రీకాళహస్తి ఆలయంలో భజంత్రిగా ఉన్నారు. ఆలిండియా రేడియో బి గ్రేడ్ ఆర్టిస్ట్‌గా గుర్తింపు పొందారు.



శ్రీవాణి ఎల్లా: టీటీడీ ఎస్వీ సంగీత, నృత్య కళాశాలలో వీణ విభాగాధిపతి. ఆలిండియా రేడియో ఏ గ్రేడ్ ఆర్టిస్ట్‌గా గుర్తింపు పొందారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్‌లో బంగారు పతకాన్ని సొంతం చేసుకున్నారు.



టి.పురుషోత్తమ నాయుడు.: ఎస్వీబీసీలో ఆధ్యాత్మిక విశేషాల విభాగంలో సీనియర్ ఏవీ రిపోర్టర్‌గా పనిచేస్తున్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న ఆలయాలపై వెయ్యికి పైగా కథనాలు రూపొందించి ప్రసారం చేశారు. తిరుపతిలోని శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం నుంచి ఎంసీజే (జర్నలిజం)చేశారు. పీహెచ్‌డీని సైతం పూర్తి చేశారు.

- తిరుపతి(కల్చరల్), ఆంధ్రజ్యోతి

నేటి నుంచి రెండు ప్యాసింజర్ రైళ్ల రాకపోకల పునరుద్ధరణ

తిరుపతి(సెంట్రల్), మార్చి 29 (ఆంధ్రజ్యోతి): తిరుపతి-కదిరి దేవరపల్లి, తిరుపతి-గుంతకల్ మధ్య గతంలో రాకపోకలు సాగిస్తున్న రెండు ప్యాసింజర్ రైళ్లను ఆదివారం నుంచి యథావిధిగా పునరుద్ధరించినట్లు రైల్వే అధికారులు తెలిపారు. పాకాల, పీలేరు, ధర్మవరం, అనంతపురం మీదుగా రాకపోకలు సాగిస్తాయని వివరించారు.

అమ్మను కొట్టాడని..అన్నను చంపాడు



వెంకటరమణయ్య మృతదేహాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ చెంచుబాబు, సీఐ బాబీ

● కాపులూరులో ఘటన

నాయుడుపేట టౌన్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): అమ్మను కొట్టాడన్న కోపంతో తమ్ముడు అన్న ప్రాణం తీసిన ఘటన నాయుడుపేట మండలం కాపులూరు గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు చెప్పిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన సరోజనమ్మకు వెంకటరమణయ్య(50), బాబు కుమారులు. వెంకటరమణయ్య గ్రామంలోనే గొర్రెలు మేపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. బాబు గూడూరులో కాపురముంటూ రోజూ గ్రామానికి వచ్చి పొలం పనులు చేసుకుని వెళుతుంటాడు. శుక్రవారం అర్ధరాత్రి మద్యం తాగి వచ్చిన వెంకటరమణయ్య భార్య మణెమ్మను కొడుతుండగా తల్లి సరోజనమ్మ అడ్డు వచ్చింది. దీంతో తల్లిని కూడా కొట్టాడు. అదే సమయంలో అక్కడున్న బాబు 'అమ్మను ఎందుకు కొడతావ్' అని నిలదీశాడు. దీంతో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఆవేశానికి గురైన వెంకటరమణయ్య మచ్చుకత్తితో బాబుపై దాడి చేయడానికి ప్రయత్నించాడు. కత్తిని లాక్కున్న బాబు అన్న మెడపై వేటువేశాడు. వెంకటరమణయ్య అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందాడు. సమాచారం అందుకున్న డీఎస్పీ చెంచుబాబు, అర్బన్ సీఐ బాబీ అక్కడికి చేరుకుని మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

ఆగమోక్తంగా శనీశ్వరస్వామికి పూజలు



శ్రీకాళహస్తి, మార్చి 29(ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనీశ్వరస్వామికి శనివారం ఆగమోక్తంగా పూజలు నిర్వహించారు. శనిగ్రహం కుంభరాశి నుంచి మీన రాశిలోకి ప్రవేశించడంతోపాటు ఉత్తరాబాద్ర నక్షత్రంతో కూడిన శనివారం, అమావాస్య కావడంతో స్వామివారికి విశేష అభిషేకాలు చేశారు. కలశ ప్రతిష్ఠ చేసి మొదట గణపతి పూజ, కలశపూజ చేశారు. అనంతరం స్వామివారికి నువ్వుల నూనె, మంచినూనె, పాలు, పెరుగు, చందనం, నారికేళం, కలశ జలాలతో అభిషేకం చేశారు. స్వామివారిని పలు పుష్పాలతో విశేషంగా అలంకరించి, విశేష పూజలు నిర్వహించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి దంపతులు, భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

గుట్టు వీడని విద్యార్థిని స్నేహ కేసు..!

తిరుపతి(నేరవిభాగం), మార్చి 29(ఆంధ్రజ్యోతి): తిరుపతి బైరాగిపట్టెడలోని శ్రీచైతన్య టెక్నో స్కూలులో తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థిని స్నేహ కేసు గుట్టు వీడడంలేదు. ఈ విద్యార్థిని రెండవ అంతస్తు నుంచి కింద పడింది. ఈ ఘటనలో అమ్మాయి తలకు ఎలాంటి గాయాలు కాలేదని పోలీసులు పేర్కొంటున్నారు. మిద్దెపై నుంచి ఆమే పడి వుంటే కచ్చితంగా తలకు బలమైన గాయాలు అయ్యేవని డాక్టర్లు అంటున్నారు. సహచర విద్యార్థుల మధ్య జరిగిన ఘర్షణ కారణంగానే స్నేహను కొట్టి కింద పడేసి ఉంటారనే అందువల్లే కాళ్లకు, పొట్టభాగంలో ఘాయాలయ్యాయని అనుమానాలు ఉన్నాయి. పాఠశాలలో సీసీ కెమెరాలు లేకపోవడంతో దర్యాప్తు ముందుకు సాగడంలో ఆలస్యమవుతోందని పోలీసులు చెబు తున్నారు. పాఠశాలలో వ్యాన్ డ్రైవర్‌గా పనిచేస్తున్న స్నేహ చిన్నాన్నతో పాటు సిబ్బందిని, సహచర విద్యార్థులను, చికిత్స పొందుతున్న స్నేహను ఎస్‌ఐ గిరిబాబు విచారించి స్టేట్‌మెంటు రికార్డు చేశారు. అయితే ఆ వివరాలు బయటకు పొక్కడంలేదు. అయితే బాధ్యులను త్వరలోనే గుర్తించి అరెస్టు చేస్తామని ఈస్ట్ పోలీసులు అంటున్నారు.

సాహిత్య, కళాస్రష్టలకు శ్రీవాణి ఉగాది పురస్కారాలు





శ్రీసిటీ ఎండీ రవీంద్ర సన్నారెడ్డి నుంచి పురస్కారాలు అందుకుంటున్న నరాల రామారెడ్డి, ఎస్వీ.రామారావు, డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి, రాణీ నాగశ్రీ శైలేశ్వరి, ప్రాస మణి

శ్రీసిటీ, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో వివిధ రంగాలలో విశిష్ట ప్రతిభ కనబరచిన ప్రముఖులకు శ్రీసిటీలోని ఆధ్యాత్మిక సాహిత్య వేదిక శ్రీవాణి ఆధ్వర్యంలో శనివారం ఉగాది పురస్కారాలు ప్రదానం చేశారు. శ్రీసిటీ ఎండీ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఆధ్వర్యంలో శ్రీసిటీ బిజినెస్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో ఐదుగురికి ఉగాది పురస్కారాలు అందజేశారు. తెలుగు సాహిత్యం, అవధాన కళలలో డాక్టర్ నరాల రామారెడ్డి (ప్రొద్దుటూరు) సేవలను ప్రశంసిస్తూ ఆయనను సత్కరించారు. ఆలయ పునర్నిర్మాణం, చారిత్రక పరిశోధనల్లో విశేష కృషి చేసిన శిల్పకళా, పురావస్తు పరిశోధకులు, చరిత్రకారుడు స్థపతి డాక్టర్ ఈమని శివనాగిరెడ్డిని ఉగాది పురస్కారంతో సత్కరించారు. తెలుగు సినిమా వికాసానికి ఎస్వీ రామారావు చేసిన సేవలను అభినందిస్తూ శ్రీవాణి పురస్కారాన్ని అందజేశారు. ప్రఖ్యాత శాస్త్రీయ సంగీత విద్వాంసురాలు, రేడియో 'ఏ గ్రేడ్' కళాకారిణిగా గుర్తింపు కలిగిన పద్మావతి మహిళా యూనివర్శిటీ సంగీత శాఖాధ్యక్షురాలు డాక్టర్ రాణీ నాగశ్రీ శైలేశ్వరి శాస్త్రీయ సంగీత సంప్రదాయానికి చేసిన సేవలకు గుర్తింపుగా అవార్డు అందుకున్నారు. హాస్యభరిత, లయబద్ధ ప్రసంగాల దిట్ట, ప్రాసమణిగా పేరుగాంచిన అన్నదాత సుబ్రమణ్యేశ్వరరావు తన ప్రాస ప్రసంగంతో సభికులను ఆకట్టుకున్నారు. పురస్కార గ్రహీతల ప్రతిభా పాటవాలను రవీంద్ర సన్నారెడ్డి ప్రశంసించారు. ఆధ్యాత్మిక, సాహిత్య రంగాలలో శ్రీవాణి చేస్తున్న కృషిని వివరించారు. కార్యక్రమంలో పురస్కార గ్రహీతలను కోట రాజశేఖర్, ఆర్ఎం భాస్కర్, డాక్టర్ కే జగ్గారావు, డీ.ఝాన్సీ భైరి పార్థసారథి పరిచయం చేశారు. వ్యాఖ్యాతగా పల్లేటి బాలాజీ వ్యవహరించారు.

కాటేసిన కునుకు

● డివైడర్‌ను ఢీకొన్న కారు ● ఒకరి మృతి

● మరో ముగ్గురికి తీవ్రగాయాలు



కావడి శ్రీనివాసరెడ్డి (పాతచిత్రం)

శ్రీకాళహస్తి, మార్చి 29(ఆంధ్రజ్యోతి): వారు నలుగురు మంచి స్నేహితులు. ఏటా ఉగాది రోజున తిరుమల శ్రీవారిని దర్శించుకోవడం ఆనవాయితీ. అదే ప్రకారం హైదరాబాద్ నుంచి కారులో తిరుమలకు పయనమయ్యారు. మార్గమధ్యంలో కునుకుపాటు వారిని కాటేసింది. కారు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టడంతో ఒకరు దుర్మరణం చెందగా.. ముగ్గురు తీవ్రగాయాలపాలయ్యారు. ఈ దుర్ఘటన శనివారం ఉదయం తొట్టంబేడు మండలం బసవయ్యపాలెం వద్ద పూతలపట్టు - నాయుడుపేట జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. హైదరాబాద్ సమీపంలోని అబ్దుల్లాపూర్ పంచాయతీకి చెందిన కావడి శ్రీనివాసులు రెడ్డి ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్నారు. అదే పంచాయతీకి చెందిన మల్లారెడ్డి(55) పోస్టుమ్యాన్‌గా, భరత్‌కుమార్(45), బాల్‌రెడ్డి(45)లు రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు. ఒకే గ్రామానికి చెందిన ఈ నలుగురు శుక్రవారం రాత్రి హైదరాబాద్ నుంచి తిరుమలకు కారులో బయలుదేరారు. శనివారం ఉదయం కారు అదుపు తప్పడంతో బసవయ్యపాళెం వద్ద జాతీయ రహదారి ఫ్లైఓవర్‌పై డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో కారు నడుపుతున్న శ్రీనివాసులరెడ్డి వాహనంలోనే ఇరుక్కుని అక్కడికక్కడే మృతిచెందాడు. కారులో ఉన్న ముగ్గురు స్నేహితులు తీవ్రంగా గాయపడ్డారు. శ్రీకాళహస్తి రెండవ పట్టణ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం శ్రీకాళహస్తి పట్టణ శివారులోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. శ్రీనివాసులరెడ్డి మృతదేహాన్ని వెలుపలకు తీసి ఏరియా ఆస్పత్రి మార్చురీకి తరలించారు. పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.





తీవ్రంగా గాయపడిన బాలిరెడ్డి - ఘటనాస్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

నకిలీ పట్టాల బాగోతంపై చర్యలు తీసుకోండి

- ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం-

రేణిగుంట, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): వైసీపీ ప్రభుత్వ హయాంలో జగనన్న ఇంటి పట్టాలను నకిలీ చేసి విక్రయించిన అప్పటి రెవెన్యూ అధికారి, ప్రైవేటు కంప్యూటర్ ఆపరేటర్‌పై చర్యలు తీసుకోవాలని తిరుపతి సత్యనారాయణపురానికి చెందిన బుజ్జమ్మ 2022లో రేణిగుంట అర్బన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా పోలీసులు కేసు నమోదు చేసి చర్యలు తీసుకోకపోవడంతో బాధితురాలు హైకోర్టును ఆశ్రయించారు. స్పందించిన హైకోర్టు అప్పటి రెవెన్యూ అధికారులపై ప్రభుత్వం విచారణ చేసి చర్యలు తీసుకోవాలని ఈ నెల 7వ తేదీన ఆదేశాలు జారీ చేయగా, శనివారం వాట్సాప్ గ్రూపులో హైకోర్టు ప్రొసీడింగ్స్, పోలీస్ ఎఫ్ఐఆర్ కాపీ హల్‌చల్ చేశాయి.

తెలుగుజాతి గర్వించదగ్గ పార్టీ తెలుగుదేశం

● టీడీపీ ఆవిర్భావ దినోత్సవంలో నరసింహయాదవ్, శాప్ చైర్మన్



జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

తిరుపతి(జీవకోన), మార్చి 29(ఆంధ్రజ్యోతి): తెలుగుజాతి గర్వించదగ్గ ఏకైక పార్టీ తెలుగుదేశం అని ఆ పార్టీ పార్లమెంటు అధ్యక్షులు, యాదవ సంక్షేమ అభివృద్ధి సంస్థ చైర్మన్ నరసింహయాదవ్, శాప్ చైర్మన్ రవినాయుడు అన్నారు. టీడీపీ ఆవిర్భావ వేడుకలను నగర పరిధిలోని తిమ్మినాయుడుపాళెం వద్ద పెద్దఎత్తున నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. కేక్ కట్ చేశారు. వారు మాట్లాడుతూ 1982లో ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించి 9 నెలల కాలంలోనే అధికారంలోకి తీసుకొచ్చారని గుర్తుచేశారు. ఎన్నో పథకాలను ప్రవేవపెట్టిన మహనీయుడని కొనియాడారు. నందమూరి తారక రామారావు ఆశయాలను చంద్రబాబు, నారా లోకేశ్ కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ వేడుకల్లో టీడీపీ నాయకులు పులిగోరు మురళీకృష్ణారెడ్డి, జేబీ శ్రీనివాస్, ప్రణీత్, మహేష్‌యాదవ్, కుమారమ్మ, వెంకటరత్నం, సింగంశెట్టి సుబ్బరామయ్య, సుబ్బుయాదవ్, బీజీ కృష్ణయాదవ్, హేమంత్ రాయల్, గోళ్ల మధుసూదన్‌నాయుడు, సుధాకర్, అంబూరు సింధూజ, నరేష్‌రెడ్డి, రవిశేఖర్‌రెడ్డి, వెంకటేష్‌రెడ్డి, ధోని లోకయాదవ్, వెంకటాద్రియాదవ్, బాల, అయ్యప్ప, దొరైరాజు, శ్రీనివాస్‌యాదవ్, అక్కినపల్లి లక్ష్మయ్య, చందు చౌదరి పాల్గొన్నారు.

సీబీఎస్‌లో ఉగాది రద్దీ



తిరుపతి(ఆర్టీసీ), మార్చి 29(ఆంధ్రజ్యోతి): ఉగాది, రంజాన్ పర్వదినాల సెలవులతో పాటు వారాంతం కలసిరావడంతో ఒక్కసారిగా సెంట్రల్ బస్సు స్టేషన్‌లో ప్రయాణికుల రద్దీ పెరిగింది. గ్రామాలకు వెళ్లేవారు, అక్కడి నుంచి నగరానికి వచ్చేవారితో అన్ని ప్లాట్‌ఫామ్స్ కళకళలాడాయి. ముఖ్యంగా పల్లెవెలుగు బస్టాండులో మరింత ఎక్కువ రద్దీ కనిపించింది. ఏడుకొండల బస్టాండు శ్రీవారి భక్తులతో కిటకిటలాడింది. రద్దీకి అనుగుణంగా బస్సులు అందుబాటులో లేకపోవడంతో నిరీక్షణ తప్పలేదు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సీట్ల కోసం పాట్లు పడ్డారు. ఆర్టీసీ వారు అదనపు సర్వీసులు ఏర్పాటు చేసి ఉంటే బావుండేదని ప్రయాణికులు చర్చించుకోవడం వినిపించింది.



ఉపాధి హామీ పనులు భేష్

తిరుపతి(కలెక్టరేట్), మార్చి 29(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఉపాధి హామీ పథకం అమలు భేష్‌గా ఉందని కలెక్టర్ వెంకటేశ్వర్ అన్నారు. ఉపాధిహామీ పథకం 2024-25 అమలుతో జిల్లాలో సాధించిన ప్రగతి, ప్రణాళికలపై కలెక్టరేట్‌లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఏడాది జిల్లాలో రూ.1.72లక్షల కుటుంబాలకు ఉపాధి కల్పించామన్నారు. ఈ పథకంలో అన్ని రకాల పనులకు గాను కూలీలకు రూ.260కోట్లు వేతనాల రూపంలో చెల్లించామన్నారు. 4,853 చెరువుల్లో పూడికతీత, పునరుద్ధరణ పనులుచేపట్టి 450కోట్ల లీటర్ల నీటిని భూమిలోకి ఇంకింపజేశామన్నారు. సన్నకారు, చిన్నకారు రైతుల పొలాల్లో 1,064 పంటకుంటలు, 803 పొలాల్లో కందకాలు, 1,920 కిలోమీటర్ల పంటకాలువ పూడికతీత పనులు జరిగాయన్నారు. రోడ్డుకు ఇరువైపులా మొక్కల పెంపకం, 1,211 ఎకరాల పండ్లతోటల పెంపకం చేపట్టినట్లు వివరించారు. రూ.20కోట్లతో చిన్నకారు రైతుల పశువులకు షెడ్లు నిర్మించామన్నారు. గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా తారు, మెటల్ రోడ్లు వేశామన్నారు. ఈ సమావేశంలో డ్వామా పీడీ శ్రీనివాసప్రసాద్, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేశ్వర్

బాలాంజనేయస్వామి ఆలయంలో నేటినుంచి శ్రీరామనవమి వసంతోత్సవాలు

సూళ్లూరుపేట, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): సూళ్లూరుపేటలోని బాలాంజనేయస్వామి ఆలయంలో ఉగాది పర్వదినం చైత్ర శుద్ధ పాడ్యమి ఆదివారం నుంచి ఏప్రిల్ 8 చైత్ర శుద్ధ ఏకాదశి వరకు శ్రీరామనవమి వసంతోత్సవాలు నిర్వహించనున్నారు. పది రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో స్వామివారి ఒక్కొక్క రోజు ఒక్కో అవతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. తొలిరోజు ఆదివారం 30న వైకుంఠవాస అవతారం, 31న వామన అవతారం, 1న త్రివిక్రమ అవతారం, 2న బలరామ, 3న రామావతారం, 4న విశ్వామిత్ర యాగ సంరక్షణ అవతారం 5న కృష్ణావతారం, 6న సీతారామ కల్యాణం, 7న స్వామివారి గ్రామోత్సవం, 8న ఊంజల్ సేవ నిర్వహించనున్నారు. ప్రతిరోజు ఆలయంలో విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించనున్నారు.

పుత్తూరు వార్తలు

పేదవారికి అండగా తెలుగుదేశం జెండా


ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న తెలుగుశం పార్టీ నాయకులు

పుత్తూరు అర్బన్, మార్చి 29(ఆంధ్రజ్యోతి): పేదవారికి అండగా తెలుగుదేశం పార్టీ జెండా నిలుస్తోందని రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజి మాధవయ్య అన్నారు. పుత్తూరు అర్బన్, రూరల్ టీడీపీ నాయకులు 43వ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం స్థానిక కార్వేటినగరం కూడలిలో టీడీపీ జెండాను ఆవిష్కరించారు. స్వర్గీయ నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం కల్పించి రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అన్ని విధాలా అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ కృషి చేసిందన్నారు. పేదలకు కూడు, గూడు, గుడ్డ నినాదంతో అండగా నిలుస్తోందన్నారు. పార్టీ పట్టణ అధ్యక్షులు గాలి జీవరత్నం నాయుడు, ప్రధాన కార్యదర్శి ఎన్.ఎన్.ధనపాల్, టీడీపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

రోజాను దేవుడు క్షమించడు: టీడీపీ


కేక్ కట్ చేసి నినాదాలు చేస్తున్న పోతుగుంట విజయ్‌బాబు

టీడీపీ నాయకుల పట్ల అకారణంగా విమర్శలకు పాల్పడిన మాజీ మంత్రి రోజాను దేవుడు తగిన విధంగా శిక్షిస్తాడని పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయబాబు పేర్కొన్నారు. శనివారం స్థానిక ఎంబీరోడ్డులోని కార్యాలయం వద్ద టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యకర్తల నడుమ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా, తరువాత ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో అప్పటి మంత్రిగా రోజా ఎనలేని అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. ఏపీఐఐసీలోనూ అవినీతికి పాల్పడినట్లు విచారణలో వాస్తవాలు వెలుగు చూశాయన్నారు. పర్యాటక శాఖ మంత్రిగా వుండి పుత్తూరులోని పున్నమి హోటల్‌ను ప్రారంభించలేకపోవడం ఆమె చేతగానితనానికి నిదర్శనమన్నారు. టీడీపీ నాయకులు ధనపాల్, దాసరి విజయ్ చౌదరి, మధుసూదన్ రాజు, అజయ్ చౌదరి, నాగరత్నం, విజయ్‌శేఖర్ నాయుడు, చంద్రయాదవ్, రమేష్ నాయుడు, శేఖర్, కుమార్ రెడ్డి, మణికంఠ, సారథి, పరంధామ తదితరులు పాల్గొన్నారు.

వడమాలపేట: వడమాలపేటలో స్థానిక టీడీపీ నాయకులు పార్టీ జెండా


వడమాలపేటలో టీడీపీ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఎగరవేశారు. కావలి వీధిలో నాయకులు పార్టీ జెండా ఎగురవేసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు జానా వెంకటయ్య, టీడీపీ చిత్తూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి ధనంజయులు నాయుడు, నాయకులు ఉమాపతిరావ్, లక్ష్మీప్రసన్న, హేమావతి, ఢిల్లీప్రసాద్, మునిరెడ్డి, దేవ, శోభనాద్రి, భాస్కర్, ధనలక్ష్మి, సతీష్, చందు, శివ, గురునాథం బాబు, రాధాకృష్ణమరాజు, నాగరాజు, మురళీరెడ్డి, మోహన్, రఘు, వెంకటసుబ్బయ్య, గజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ తొలగింపుపై ఆర్భాటం

● పోలీసుల రాకతో వెనుతిరిగిన మున్సిపల్ చైర్మన్

పుత్తూరు అర్బన్, మార్చి 29(ఆంధ్రజ్యోతి): నిరుపేదలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన భోజనం అందించేందుకు నిర్మించిన అన్న క్యాంటీన్ వద్ద ప్రజల సౌకర్యార్థం ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ తొలగింపును మున్సిపల్ చైర్మన్ హరి అడ్డుకుని ఆర్భాటం చేశారు. శనివారం ఉదయం ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించరాదని రోడ్డుపై బైఠాయించారు. సదాశివేశ్వరస్వామి ఆలయ భూమిలో అన్న క్యాంటీన్ ఎలా నిర్మిస్తారంటూ విమర్శలకు దిగారు. ఆలయ స్థలాల పరిరక్షణకు పాటుపడతానని నానా యాగీ చేశారు. అనంతరం పోలీసుల రాకతో మున్సిపల్ చైర్మన్ హరితో పాటు ఆయన తనయుడు, నలుగురు యువకులు అక్కడ నుంచి వెళ్లిపోయారు. అసలు ఎందుకు వచ్చి ఆర్భాటం చేశారు.. ఎందుకు వెళ్లిపోయారో తెలియడం లేదని అక్కడి వారు చెబుతుండటం గమనార్హం. అనంతరం సీఐ సురేంద్ర నాయుడు, ఎస్‌ఐ ఓబయ్య అక్కడికి చేరుకుని పరిస్థితిని పర్యవేక్షించారు. యథావిధిగా ట్రాన్స్‌ఫార్మర్ మార్పు పనులు సాగిపోయాయి.

శ్మశానం దారి కోసం ధర్నా



తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

పుత్తూరు, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): మున్సిపాలిటీ పరిధిలోని కట్టకింద రామకృష్ణాపురం గ్రామ శ్మశానానికి దారి ఏర్పాటు చేయాలని కోరుతూ పుత్తూరు తహశీల్దార్ కార్యాలయం ఎదుట గ్రామస్థులు శనివారం సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సీపీఎం కార్యదర్శి వెంకటేశ్ మాట్లాడుతూ శ్మశానం దారికి స్థలం ఇచ్చేందుకు ఓ రైతు మినహా 35 మంది రైతులు సంసిద్ధత వ్యక్తం చేశారని తెలిపారు. ఈ విషయమై తహశీల్దారు వెంకటేశ్వర్లు చొరవ తీసుకుని ఆ రైతును ఒప్పించి దారి ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో దళిత నాయకుడు నందయ్య, గ్రామస్థులు మురుగేష్ రెడ్డి, ఏలుమలైరెడ్డి, చిరంజీవి పాల్గొన్నారు.

పెరిగిన వడమాలపేట పంచాయతీ ఆదాయం

వడమాలపేట, మార్చి 29(ఆంధ్రజ్యోతి): గత సంవత్సరం ఆదాయంతో పోల్చితే ఈ ఏడు వడమాలపేట మేజర్ పంచాయతీ ఆదాయం పెరిగినట్లు ఈవోపీఆర్డీ దయాసాగర్ చెప్పారు. శనివారం నిర్వహించిన బహిరంగ వేలం ద్వారా పంచాయతీకి రూ.3,85,100 ఆదాయం వచ్చినట్లు తెలిపారు. గత సంవత్సరం రూ.మూడు లక్షల మేరకే ఆదాయం వచ్చినట్లు చెప్పారు. ప్రస్తుతం ప్రైవేటు బస్టాండ్‌ను వేలంలో రూ.2,70,000కు కృష్ణ చైతన్య, గుంతకట్ట రూమ్‌ను రూ.75,600కు శివరాయల్, రూం నెంబర్ 2ను రూ.10,200కు హర్షవర్ధన్, నెంబర్ 3 రూంను శశి రూ.8,400కు సంవత్సరానికి వేలంలో దక్కించుకున్నారు. పంచాయతీ కార్యదర్శి రితేష్ పాల్గొన్నారు.

గూడూరు
సూళ్లూరుపేట/వెంకటగిరి

నేడు, రేపు విద్యుత్ బిల్లులు చెల్లించొచ్చు

నాయుడుపేట టౌన్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ బిల్లుల చెల్లింపు కేంద్రాలు ఈనెల 30, 31 తేదీల్లో పనిచేస్తాయని ఈఈ శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం ఉగాది, సోమవారం రంజాన్ సందర్భంగా సెలవు అయినప్పటికీ వినియోగదారుల సౌకర్యార్థం విద్యుత్ బిల్లుల చెల్లింపు కేంద్రాలు పనిచేస్తాయన్నారు.

నేడు చెంగాళమ్మ ఆలయంలో ఉగాది వేడుకలు

సూళ్లూరుపేట, మార్చి 29(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని చెంగాళమ్మ ఆలయంలో ఆదివారం ఉగాది వేడుకలు నిర్వహిస్తారు. ఉదయం 10గంటలకు కలశస్థాపన, 10:30కు లక్షకుంకుమార్చన జరుగుతుంది.

లక్ష్మీనరసింహస్వామికి పూజలు

చిల్లకూరు, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): కలవకొండ గ్రామంలోని లక్ష్మీనరసింహస్వామికి శనివారం ఉదయం అభిషేకాలు, పూజలు చేశారు. రాత్రి స్వామి, అమ్మవార్ల పల్లకీసేవ జరిపి జరిపారు.

ఉపాధి పనుల్లో అక్రమాలను సహించం: డ్వామా పీడీ


సమావేశంలో మాట్లాడుతున్న డ్వామా పీడీ శ్రీనివాస్‌ప్రసాద్

పెళ్లకూరు, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): ఉపాధి పనుల్లో అక్రమాలకు పాల్పడుతూ దుర్వినియోగం చేస్తే సహించబోమని డ్వామా పీడీ సీవీ శ్రీనివాస్‌ప్రసాద్ హెచ్చరించారు. పెళ్లకూరు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఉపాధి పనుల సామాజిక తనిఖీ ప్రజావేదిక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. గతేడాది ఏప్రిల్ నుంచి ఈ ఏడాది మార్చి వరకు చేపట్టిన 637 పనుల్లో అవకతవకలను గుర్తించి వెల్లడించారు. అవకతవకలకు పాల్పడిన సిబ్బందిని పీడీ మందలించారు. నిధులు దుర్వినియోగం చేసిన వారి నుంచి రూ.3,75,359 రికవరీ చేయనున్నట్లు వెల్లడించారు. తాళ్వాయిపాడు, నెలబల్లి, శిరసనంబేడు ఎఫ్‌ఏలను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్‌రెడ్డి, జడ్పీటీసీ నన్నం ప్రిస్కిల్లా, ఏపీడీ ప్రేమ్‌కుమార్, ఏపీవో దయానందం తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అడిషనల్ డైరెక్టర్


ఎల్వీ రమణ మూర్తికి జ్ఞాపిక అందజేస్తున్న ఆలయ అధికారులు

శ్రీకాళహస్తి, మార్చి 29(ఆంధ్రజ్యోతి): జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని శనివారం రాష్ట్ర విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అడిషనల్ డైరెక్టర్, చీఫ్ ఇంజనీర్ ఎల్వీరమణ మూర్తి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధి వద్ద వేదపండితులు ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి ఆలయంలో ఉగాది వేడుకలు

శ్రీకాళహస్తి, మార్చి 29(ఆంధ్రజ్యోతి): విశ్వావసు నామ సంవత్సరం ఉగాదిని పురస్కరించుకుని ముక్కంటి ఆలయంలో ఆదివారం పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఈవో బాపిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9గంటలకు స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులకు ప్రత్యేక అభిషేకం, 9.30కు భక్తకన్నప్పస్వామికి పట్టువస్త్రాల సమర్పణ ఉంటుందన్నారు. సాయంత్రం 4గంటలకు పంచాంగ శ్రవణం, 6గంటలకు కవి సమ్మేళనం, రాత్రి 8గంటలకు స్వామి అమ్మవార్ల గ్రామోత్సవం నిర్వహిస్తామని పేర్కొన్నారు.

వైభవంగా కళ్యాణ వెంకన్న ఊంజలసేవ

నారాయణవనం, మార్చి 29(ఆంధ్రజ్యోతి): నారాయణవనంలోని కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం శ్రీదేవి, భూదేవి సమేత కళ్యాణ వెంకన్న ఊంజలసేవను ప్రధాన అర్చకులు శ్రీధర్ భట్టాచార్య వైభవంగా నిర్వహించారు. ఆలయాధికారులు నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం

శ్రీకాళహస్తి, మార్చి 29(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పీవీరోడ్డులో వెలసిన అంకాలమ్మ ఆలయం వద్ద శనివారం అమావాస్యను పురస్కరించుకుని నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో గోవర్ధన్‌రావు, యశ్వంత్‌రావు, క్రాంతికుమార్, శివకుమార్‌రెడ్డి, డాక్టర్ కృపానిధి, ఉపేందర్‌రెడ్డి, రాఘవేంద్ర, సావిత్రిబాయి, మాధవ, సాయి, సుశీల, బాబు, వినీత్‌రెడ్డి, నాగేష్, రాజేశ్వరరావు, వినోద్‌కుమార్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉగాది కవి సమ్మేళనం

శ్రీకాళహస్తి, మార్చి 29(ఆంధ్రజ్యోతి): విశ్వావసు నామ ఉగాదిని పురస్కరించుకుని పట్టణంలోని బాలికల జడ్పీ ఉన్నత పాఠశాలలో ధూర్జటి రసజ్ఞ సమాఖ్య సాహితీ కళావేదిక ఆధ్వర్యంలో ఉదయం 10గంటలకు కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు ప్రధాన కార్యదర్శి మురళి తెలిపారు. కవులు, రచయిత, సాహితీ అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

బాలుకి ఉగాది విశిష్ట పురస్కారం

శ్రీకాళహస్తి, మార్చి 29(ఆంధ్రజ్యోతి): పట్టణానికి చెందిన ఉపాధ్యాయులు, కవి, రచయిత, మిమిక్రీ కళాకారుడు కయ్యూరు బాలసుబ్రహ్మణ్యంకు తిరుపతి వే ఫౌండేషన్ సంస్థ నుంచి ఆదివారం యూత్ హాస్టల్‌లో జరిగే ఉగాది వేడుకల్లో విశిష్ట పురస్కారం అందజేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సాహిత్యం, కళల్లో చేస్తున్న సేవలకుగాను బాలసుబ్రహ్మణ్యంను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు వ్యవస్థాపక అధ్యక్షుడు పైడి అంకయ్య తెలిపారు.

పేదల సంక్షేమమే టీడీపీ ధ్యేయం: కురుగొండ్ల


కేక్ కట్‌చేస్తున్న ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

వెంకటగిరి, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): పేదల సంక్షేమమే ధ్యేయంగా టీడీపీ ఆవిర్భవించిందని వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అన్నారు. పట్టణంలోని 6వ వార్డు ఎన్‌ఆర్ కాలనీలో టీడీపీ జెండాను కురుగొండ్ల ఎగరవేశారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవం కాపాడడంతో పాటు ప్రతి పేదవాడికీ కూడు, గూడు, గుడ్డ అందించాలన్న ధ్యేయంతో ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని చెప్పారు. ఎన్టీఆర్ ఆశయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నెరవేర్చుతున్నారని కొనియాడారు. కార్యక్రయంలో మార్కెట్ మాజీ చైర్మన్ పులికొల్లు రాజేశ్వరావు, తెలుగుయువత రాష్ట్ర కార్యదర్శి కేవీకే ప్రసాద్ నాయుడు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు గంగాధరం, ఎంపీపీ తునూజారెడ్డి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల అభ్యున్నతే టీడీపీ లక్ష్యం: పాశిం

గూడూరు, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా టీడీపీని ఎన్టీఆర్ స్థాపించారని ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ అన్నారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్‌చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుజాతి ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పింది టీడీపీయేనన్నారు. ఎన్నో విప్లవాత్మక మార్పులను తీసుకువచ్చి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను సీఎం చంద్రబాబునాయుడు నెరవేర్చుతూ పార్టీని ముందుకు తీసుకువెళుతున్నారన్నారు. కార్యక్రమంలో శీలం కిరణ్‌కుమార్, పులిమి శ్రీనివాసులు, అబ్దుల్‌రహీం, బిల్లు చెంచురామయ్య, మట్టం శ్రావణి, గుండాల లీలావతి, వాటంబేడు శివకుమార్, ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి, రవీంద్రరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.


టీడీపీ జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్

టీడీపీ ఆవిర్భావంతోనే రాజకీయ చైతన్యం: విజయశ్రీ


నాయుడుపేటలో టీడీపీ జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల తదితరులు

నాయుడుపేట, సూళ్లూరుపేట, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): టీడీపీ ఆవిర్భావంతోనే తెలుగు ప్రజల్లో రాజకీయ చైతన్యం వచ్చిందని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. నాయుడుపేట పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. నియోజకవర్గ ఇన్‌చార్జి నెలవల సుబ్రహ్మణ్యం, మున్సిపల్ వైస్ చైర్మన్ రఫీ, నాయకులతో కలిసి ఎమ్మెల్యే పార్టీ జెండాను ఆవిష్కరించారు. కేక్ కట్‌చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు శ్రీరామ్ ప్రసాద్, సన్నారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, గూడూరు సుధీర్‌రెడ్డి, మధురెడ్డి, పెసల కిషోర్‌బాబు, విజియల్ నాయుడు, పసల గంగాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. ● సూళ్లూరుపేట పట్టణంలోని రైల్వే గేటు వద్దనున్న టీడీపీ కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ పార్టీ జెండాను ఆవిష్కరించారు. నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్‌రెడ్డి, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఆకుతోట రమేష్, ఏజీ కిషోర్, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు పచ్చువ మాధవనాయుడు, చిట్టేటి పెరుమాల్, కొక్కు శంకరయ్య, అలవల శ్రీనివాసులు, గాడి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యాన పంటల సాగుకు ప్రోత్సాహం

బాలాయపల్లి, మార్చి29(ఆంధ్రజ్యోతి) స్థానిక వెలుగు కార్యాలయం సమావేశ భవనంలో శనివారం ఎంపీపీ గూడూరు భాస్కరరెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఏపీవో జ్యోతి మాట్లాడుతూ ఉపాధి పథకం ద్వారా ఉద్యాన పంటలను ప్రోత్సహించేందుకు సపోటా, డ్రాగన్ ఫ్రూట్, మొక్కలు ఇవ్వడం జరుగుతుందన్నారు. పశువుల దాహార్తి తీర్చేందుకు నీటి తొట్టెలను ఏర్పాటు చేయడం జరుగుతుందని పశువైద్యాధికారి సుధీర్ తెలిపారు. గృహనిర్మాణ శాఖ ఏఈ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇళ్ల మంజూరుకు ఏడువందల దరఖాస్తులు అందాయన్నారు. అలాగే పలువురు అధికారులు తమ శాఖల్లో పనులు వివరాలు వెల్లడించారు. ఎంపీడీవో వినీల్ కుమార్, వైస్ ఎంపీపీ మురళీమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

గ్రీన్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

కోట, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): ముస్లింల సంక్షేమానికి కృషి చేస్తున్న గ్రీన్ ఫౌండేషన్ సంస్థ సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ అన్నారు. శనివారం కోటలోని గ్రీన్ ఫౌండేషన్ కార్యాలయంలో ముస్లిం కుటుంబాలకు ఎమ్మెల్యే చేతులమీదుగా రంజాన్ తోఫా పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మోహన్‌రెడ్డి, సురేష్‌బాబు, భాస్కర్‌రెడ్డి, మధుయాదవ్, షంషుద్దీన్, సురేష్, నౌషాద్ తదితరులు పాల్గొన్నారు.

సిమెంటు రోడ్డుకు భూమిపూజ

నాయుడుపేట, మార్చి 29(ఆంధ్రజ్యోతి): మున్సిపాలిటీలోని వెంకటగిరి రోడ్డు నుంచి అమరా గార్డెన్ మసీదు వరకు సిమెంట్ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే విజయశ్రీ, మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, వైస్ చైర్మన్ రఫీ, కమిషనర్ ఫజులుల్లా భూమిపూజ చేశారు.

దుర్గాప్రసాద్‌కు పలువురి శుభాకాంక్షలు


కేక్ కట్ చేస్తున్న దుర్గాప్రసాద్

శ్రీకాళహస్తి, మార్చి 29(ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తి తెలుగు యువత మాజీ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ నాగమల్లి దుర్గాప్రసాద్ జన్మదిన వేడుకలను శనివారం ఆయన అనుచరులు, అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా స్థానిక టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి సమక్షంలో కేక్ కట్ చేశారు. దుర్గాప్రసాద్‌ను ఎమ్మెల్యే కలంకారీ వస్త్రంతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దుర్గాప్రసాద్ ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. వృద్ధాశ్రమంలో దుప్పట్లు పంపిణీ చేశారు. కొండమిట్ట, ఎన్టీఆర్‌నగర్ ప్రాంతాల్లో పేదలకు అన్నదానం నిర్వహించారు.

ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే


శ్రీకాళహస్తి, మార్చి 29(ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు ఉగాది పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు. అదే విధంగా మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు కూడా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి


ఖైదీలతో మాట్లాడుతున్న న్యాయమూర్తి శ్రీనివాస్ నాయక్

శ్రీకాళహస్తి, మార్చి 29(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని 12వ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీనివాస్ నాయక్ అన్నారు. పట్టణంలోని సబ్‌జైల్‌ను శనివారం ఆయన సందర్శించారు. ముందుగా వంటశాల, పరిసర ప్రాంతాలు, స్టోర్‌రూమ్‌ను పరిశీలించారు. అనంతరం ఖైదీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతి రిమాండ్ ఖైదీ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. బెయిల్, ఉచిత న్యాయం, న్యాయ చట్టం వంటి వాటిపై వివరించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఏ సమస్య ఉన్నా అర్జీ రూపంలో ఇస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జైలు అధికారులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుప్రమాదంలో ఇద్దరికి గాయాలు


గాయపడ్డ శ్రవణ్‌కుమార్, చికిత్స పొందుతున్న నరేష్

శ్రీకాళహస్తి, మార్చి 29(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డారు. చిత్తూరు జిల్లా తవణంపల్లె మండలం మోదలపల్లికి చెందిన నరేష్(35) లగేజీ వ్యాన్ నడుపుకుంటూ జీవనం సాగిస్తుంటాడు. అదే గ్రామానికి చెందిన శ్రావణ్‌కుమార్(20) క్లీనర్‌గా ఉంటున్నాడు. వీరు లగేజీ ఆటోతో చిత్తూరు నుంచి నెల్లూరుకు సోమవారం బయలుదేరారు. మార్గమధ్యంలో శ్రీకాళహస్తి మండలం ఊరందూరు వద్ద జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని లగేజీవ్యాన్ ఢీకొట్టింది. ఈ ఘటనలో నరేష్, శ్రావణ్‌కుమార్ గాయపడ్డారు. స్థానికులు క్షతగాత్రులను చికిత్స నిమిత్తం శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఇఫ్తార్‌విందులో ఎమ్మెల్యే ఆదిమూలం


వరదయ్యపాళెం, మార్చి 29(ఆంధ్రజ్యోతి): వరదయ్యపాళెం మండల కేంద్రంలో శనివారం ముస్లింలు నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే ఆదిమూలం పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇఫ్తార్ విందును ఆరగించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు యుగంధర్‌రెడ్డి, ముస్లింలు, నందకిషోర్‌రెడ్డి, నాగరాజు, దశరథన్, శ్రీనివాసులు నాయుడు, జయచంద్ర నాయుడు, చెంగయ్య, బీజేపీ మండలాధ్యక్షుడు దిలీప్‌రాయ్, జనసేన చిరంజీవి, భరత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అమర ఆస్పత్రిలో రక్తనిధి కేంద్రం ప్రారంభం




రేణిగుంట, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): అమర హాస్పిటల్‌లో అధునాతన రక్తనిధి కేంద్ర ప్రయోగశాల, స్టెమ్ సెల్, మాలిక్యులర్ పరిశోధన కేంద్రాన్ని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి, టీటీడీ బోర్డు సభ్యులు భానుప్రకాష్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. శనివారం కరకంబాడి వద్ద ఉన్న అమర హాస్పిటల్‌లో అధునాతన వైద్య పరికరాలతో ఏర్పాటు చేసిన గదులను ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, భానుప్రకాష్‌రెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాయలసీమ ప్రజలకు అమర హాస్పిటల్ మెరుగైన వైద్య సేవలు అందిస్తుందని కొనియాడారు. అనంతరం హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రమాదేవి మాట్లాడుతూ రక్త కేంద్రం సెంట్రల్ ల్యాబొరేటరీ స్టెమ్ సెల్, మాలిక్యులర్ రీసెర్చ్ సెంటర్ ద్వారా ఆస్పత్రిలో చేరిన రోగులకు మాత్రమే కాకుండా ఇతర రక్తసంబంధిత సమస్యలకు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. రక్త కేంద్రం 24 గంటలు తెరిచి ఉంటుందని చెప్పారు. ఇప్పటికీ అత్యవసర సమయాల్లో రక్తం అందకుండా మరణాలు సంభవించడం శోచనీయమన్నారు. ఆపదలో ఉన్న ప్రాణాలను బతికించేందుకు రక్తదాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అమర హాస్పిటల్ వైద్యులు వరుణ్, తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు కార్మికుడి మృతి


మృతి చెందిన తరుణ్

రేణిగుంట, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): అమరరాజా పరిశ్రమలో పనిచేస్తూ ప్రమాదవశాత్తు కార్మికుడు మృతి చెందాడని రేణిగుంట అర్బన్ పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం మేరకు.. పాకాల మండలం కృష్ణాపురం గ్రామానికి చెందిన తరుణ్(24) అమర్‌రాజా పరిశ్రమలో మిషన్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తుండగా ప్రమాదవశాత్తు పైనుంచి కిందపడటంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం అమర ఆస్పత్రికి తరలించగా, అక్కడ వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందాడని నిర్ధారించారు. మృతుడి తండ్రి మురళి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అక్రమ కట్టడాల కూల్చివేత


అక్రమ కట్టడాలను ఎక్స్‌కవేటర్ సహాయంతో కూల్చివేస్తున్న దృశ్యం

రేణిగుంట, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మించిన కట్టడాలను రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. శనివారం ఉదయం మండల పరిధిలోని కొత్తపాళ్యం గ్రామంలోని సర్వే నెంబర్ 187/10లోని 39 సెంట్లలో నిర్మించిన ఏడు ఇళ్లను తహసీల్దార్ సురేష్‌బాబు ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జయకృష్ణ, వీఆర్వో శంకర్, రెవెన్యూ సిబ్బందితో కలిసి ఎక్స్‌కవేటర్ సహాయంతో కూల్చివేశారు.

శ్రీకాళహస్తి
సత్యవేడు

తెలుగు సంవత్సరాదికి
ముక్కంటి ఆలయం ముస్తాబు


ఉగాది సందర్భంగా శ్రీకాళహస్తిలో విద్యుత్ దీపాలంకరణలో ఆలయాలు

శ్రీకాళహస్తి, మార్చి 29(ఆంధ్రజ్యోతి): విశ్వావసు నామ తెలుగు సంవత్సరాదికి ముక్కంటి ఆలయాన్ని సుందరంగా ముస్తాబు చేశారు. ఆలయ ప్రధాన మార్గాలైన భిక్షాల గాలిగోపురం, దక్షిణ గోపురం వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలంకరణలు ఆకట్టుకుంటున్నాయి. రాజగోపురానికి కూడా విద్యుత్ దీపాలంకరణలు చేశారు. ఆలయంలో ఏర్పాటు చేసిన విద్యుత్, పూల అలంకరణలు భక్తులకు ఆకట్టుకుంటున్నాయి. శ్రీకాళహస్తీశ్వరాలయ పరిసరాలు విద్యుత్ దీప కాంతులతో కళకళలాడుతున్నాయి. భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా తగు ఏర్పాట్లు చేశామని ఆలయ అధికారులు తెలిపారు.

శ్రీసిటీని సందర్శించిన ఏపీఎస్పీడీసీఎల్ చీఫ్ ఇంజనీర్


విద్యుత్ సబ్ స్టేషన్‌ను తనిఖీ చేస్తున్న చీఫ్ ఇంజనీర్

శ్రీసిటీ, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (ఏపీఎస్పీడీసీఎల్) తిరుపతి చీఫ్ ఇంజనీర్ జానకీరామ్ శనివారం శ్రీసిటీని సందర్శించారు. విద్యుత్ సరఫరా అంతరాయాన్ని అరికట్టి మెరుగైన సరఫరా అందించాలని శ్రీసిటీలోని జపాన్ పరిశ్రమల అసోసియేషన్ ఏపీఎస్పీడీసీఎల్ ఛైర్మన్‌కు చేసిన అభ్యర్థన మేరకు సీఈ విచ్చేశారు. శ్రీసిటీలోని కొన్ని పరిశ్రమలలో విద్యుత్ సరఫరా, ఇతర సమస్యలను పరిశీలించారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ సబ్ స్టేషన్లు, విద్యుత్ లైన్లను తనిఖీ చేశారు. అనంతరం ట్రాన్స్‌కో సూపరింటెండెంట్ ఇంజనీర్, ఇతర విద్యుత్ అధికారులతో సమావేశమై, అంతరాయంలేని నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం చేపట్టాల్సిన చర్యలపై పలు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు.

శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ



శ్రీకాళహస్తి, మార్చి 29(ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం భక్తులతో కిక్కిరిసింది. వారాంతపు సెలవులు రావడంతో రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా పొరుగు రాష్ట్రాల నుంచి కూడా భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. సుమారు 25వేలమంది భక్తులు దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. రూ.500 అంతరాలయ దర్శనం 451, రూ.200 శీఘ్ర దర్శనం టిక్కెట్ల ద్వారా 2,410మంది, రూ.50ప్రత్యేక దర్శనం టిక్కెట్ల ద్వారా 2,517మంది భక్తులు దర్శించుకున్నారు. రూ.500 రాహుకేతు టిక్కెట్ల ద్వారా 3,307మంది, రూ.750 టిక్కెట్ల ద్వారా 1,598, రూ.1,500 టిక్కెట్ల ద్వారా 588మంది, రూ.2,500 టిక్కెట్ల ద్వారా 387మంది, రూ.5వేలు టిక్కెట్ల ద్వారా 147మంది భక్తులు పూజలు చేయించుకున్నారు. ఐదు రకాల ప్రసాదాలు కలిపి 23,414 అమ్ముడైనట్లు ఆలయ అధికారులు తెలిపారు.

తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతిరూపం టీడీపీ

● ఎమ్మెల్యే బొజ్జలసుధీర్‌రెడ్డి



శ్రీకాళహస్తి టీడీపీ కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, నాయకులు - తులసిక్రిష్ణాపురంలో టీడీపీ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆదిమూలం తదితరులు

శ్రీకాళహస్తి, మార్చి 29(ఆంధ్రజ్యోతి): తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతిరూపంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి అన్నారు. టీడీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం పార్టీ శ్రేణులు వాడవాడలా పండుగలా జరుపుకున్నారు. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ముందుగా పట్టణంలోని ఆర్టీసీ కూడలిలో ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆ తరువాత పార్టీ కార్యాలయానికి చేరుకుని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి టీడీపీ జెండాను ఆవిష్కరించారు. కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. పేదప్రజల అభ్యున్నతి కోసం టీడీపీ పాటుపడుతూ వారిగుండెల్లో నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు విజయకుమార్, చెంచయ్య నాయుడు, దుర్గాప్రసాద్, కంఠా రమేష్, వినయ్, సుప్రజ తదితరులు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడి ఆధ్వర్యంలో తన స్వగృహం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్రవాడ మునిరామయ్య, నాయకులు లీప్ తదితరులు పాల్గొన్నారు. తొట్టంబేడు మండలంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు గాలి మురళి నాయుడు పాల్గొన్నారు. 35వ వార్డు పరిధిలో తిరుపతి పార్లమెంట్ రైతు ఉపాధ్యక్షుడు ప్రకాష్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఊరందూరు, గుంటకిందపల్లె వద్ద ఎమ్మెల్యే సుదీర్‌రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించి నాయకులు, కార్యకర్తలకు స్వీట్లు పంచిపెట్టారు. జయరామారావువీధిలో బీసీ విభాగం ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునిరాజా నాయుడు, దశరథాచారి, మిన్నల రవి, ఉమేష్‌రావు, నెమళ్లూరు బుజ్జి, కోట చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని ఇసుకదిబ్బ వద్ద గాండ్ల తెలికుల, బీసీ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు కన్నవరం హరిబాబు ఆధ్వర్యంలో కూడా టీడీపీ ఆవిర్భావ దిన వేడుకలు జరిగాయి.


ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పుష్పాంజలి

పేదల సంక్షేమం కోసమే టీడీపీ ఆవిర్భావం

● ఎమ్మెల్యే ఆదిమూలం

పిచ్చాటూరు: పేదల సంక్షేమం కోసమే టీడీపీ ఆవిర్భవించిందని ఎమ్మెల్యే ఆదిమూలం అన్నారు. శనివారం మండలంలోని తులసిక్రిష్ణాపురంలో టీడీపీ జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ కూడు, గూడు, గుడ్డ లభించాలన్న ఆశయంతో స్వర్గీయ ఎన్‌టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని చెప్పారు. పార్టీకి ప్రపంచ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. పిచ్చాటూరు గాంధీనగర్ సర్కిల్‌లో జెండా ఆవిష్కరణ, బాలికల హాస్టల్ వీధిలో సీసీ రోడ్డు, సివిల్ సప్లయ్ గోడౌన్, గోవర్ధనగిరిలో సీసీ రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ ఛైర్మన్, క్లస్టర్ ఇన్‌చార్జి ఇళంగోవన్‌రెడ్డి, నాయకులు పద్దురాజు, జయచంద్ర నాయుడు, రవి, మునిశేఖర్‌రెడ్డి, గోపి, గిరిబాబు, గోవర్ధన్, ప్రేమ్ బాబు, శివయ్య, మురళిబాబు, రమేష్, శ్రీనివాసులు, గుండయ్య, ఆనంద్, చిరంజీవి, గణేష్, సుమాంజలి, రాజేశ్వరి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సత్యవేడు: తెలుగు వారి ఆత్మగౌరవానికి ప్రతీక టీడీపీ పసుపు జెండా అని సత్యవేడు నియోజకవర్గ టీడీపీ కో ఆర్డినేటర్ శ్రీపతిబాబు తెలిపారు. సత్యవేడులో ఆపార్టీ మండలాధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక క్లాక్ టవర్ వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు చంద్రశేఖర్ నాయుడు, మాజీ ఎంపీపీ మస్తాన్, మాజీ జడ్పీవైస్ ఛైర్మన్ సుందరరామిరెడ్డి, నాయకులు హేమభూషణం, లోకయ్యరెడ్డి, రాధయ్య, కోళ్ల చిన్న, పీఎస్ఆర్, శివానందం, శశి, నారాయణ, గణేష్, కృష్ణచైతన్య, ప్రభాకర్‌రెడ్డి, మోహన్, కాటయ్య, తదితరులు పాల్గొన్నారు.

కేవీబీపురం: కేవీబీపురంలో టీడీపీ మండల అధ్యక్షుడు రామాంజుల నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రైతు పార్లమెంటరీ అధ్యక్షుడు గోపీనాధరెడ్డి, బీసీసెల్ నాయకుడు మునిస్వామి యాదవ్, మల్లికార్జునరెడ్డి, బాలాజీ, సురేష్‌రెడ్డి, సాయి, రాజారెడ్డి, సర్పంచులు బాలాజీ, వెంకటేశులు, సురేష్, బీజేపీ మండలాధ్యక్షుడు బాబుయాదవ్, జనసేన థామస్, ఎస్సీసెల్ సాధు, పావని, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వరదయ్యపాళెం: వరదయ్యపాళెంలో టీడీపీ మండల అధ్యక్షుడు యుగంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం జెండా ఎగురవేసి కేక్ కట్ చేసి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పంచిపెట్టారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నిర్మల్, నందకిషోర్‌రెడ్డి, అజయ్, మల్లి నాయుడు, మునిభూషణమ్మ, శ్రీనివాసుల నాయుడు, సుదర్శన్‌రెడ్డి, సుధాకర్, సురేష్‌రెడ్డి, అంబేడ్కర్ సంఘం మునిరాజా, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బుచ్చినాయుడుకండ్రిగ: మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో టీడీపీ అధ్యక్షుడు సుధాకర్ నాయుడు జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ కన్నయ్య నాయుడు, నాయకులు రమేష్‌బాబు, మునెయ్య నాయుడు, వెంకటచలం, శ్రీనివాసులు, మధు నాయుడు, మునిచంద్ర నాయుడు, భాస్కర్‌యాదవ్, మునిరాజా, భూపయ్య, సర్పంచ్ రామ్మూర్తి, మణి, వీరరాఘవులు తదితరులు పాల్గొన్నారు.

నారాయణవనం: మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో టీడీపీ నేత ఎన్.భాస్కరన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే మండల పార్టీ అధ్యక్షులు గిరిబాబు ఆధ్వర్యంలో కూడా ఈ వేడుకలు నిర్వహించారు.


సత్యవేడులో అన్నదానం చేస్తున్న టీడీపీ నాయకులు

నాగలాపురం: నాగలాపురంలో టీడీపీ మండల అధ్యక్షులు శ్రీనివాస యాదవ్, టీపీకోటలో టీడీపీ మైనారిటీ నాయకుడు చాన్‌బాషా, అచ్చంనాయుడు కండ్రిగలో యాచేంద్ర నాయుడు ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. కార్రక్రమంలో నాయకులు పార్తీబన్, మురళీ, చాన్‌బాషా, మనోహర్, షేక్ షరీఫ్, లియాఖత్, బషీర్, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

రేణిగుంట: రేణిగుంట మండలంలోని 19 పంచాయతీల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించి, కేకు కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు.



నష్టాలతో ముగిసిన పంచాయతీ వేలంపాట

రేణిగుంట, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): రేణిగుంట మేజర్ పంచాయతీ వేలం పాట నష్టాలతో ముగిసింది. శనివారం డీఎల్‌పీవో ప్రభురెడ్డి నేతృతంలో వాయిదా పడిన పంచాయతీ దుకాణాలు, బస్టాండు పార్కింగ్‌కు వేలం పాట నిర్వహించారు. 2023 - 2024 సంవత్సరానికి రూ.12 లక్షలకు ధర పలకగా, శనివారం నిర్వహించిన వేలంలో సర్కారీ పాట రూ.6 లక్షలతో ప్రారంభించగా.. పోటీ లేకపోవడంతో కేవలం వెయ్యి రూపాయలతో టెండర్ దారుడు బస్టాండ్ పార్కింగ్‌ను దక్కించుకున్నారు. అలాగే పోస్ట్ ఆఫీస్ వద్ద ఉన్న నాలుగు దుకాణాలు, ఆర్టీసీ బస్టాండ్ లోపల ఉన్న 7 దుకాణాల్లో ఐదు దుకాణాలు పాడుకోగా రెండు దుకాణాలను ఎవరూ పాడుకోలేదు. దీంతో నష్టాలతో వేలం పాట ముగియడంతో పట్టణంలో తీవ్ర విమర్శలకు దారితీస్తుంది. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి మణిని వివరణ కోరగా.. బస్టాండ్ పార్కింగ్‌కు పోటీదారులు రాకపోవడంతో డీఎల్‌పీవో నిర్ణయం మేరకు రూ.1లక్షలకే పాట జరిగిందని తెలిపారు.

నకిలీ వస్తువుల విక్రయాలపై అప్రమత్తంగా ఉండాలి

రేణిగుంట, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): నేటి సమాజంలో నకిలీ వస్తువుల విక్రయాలపై వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని శనివారం వారపు సంతలో ఆకాంక్ష స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. వినియోగదారుడు నాణ్యత, ధర, తూకం, నకిలీ వస్తువుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ కార్యదర్శి రవి బాబు, ఈసీ మెంబర్ కోదండరామిరెడ్డి, మస్తాన్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బస్‌షెల్టర్ ప్రారంభం

శ్రీకాళహస్తి, మార్చి 29(ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తి మండలం ఊరందూరు, గుంటకిందపల్లె వద్ద శనివారం బస్‌షెల్టర్‌ను ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి ప్రారంభించారు. ఆయనమాట్లాడుతూ ఈ ప్రాంతాల్లో బస్‌సెల్టర్లు లేక ప్రయాణీకులు ఇబ్బందులు పడేవారన్నారు. గుర్తించిన విష్ణు బేరియం ప్రైవేటు లిమిటెడ్ వారు ఈ బస్‌షెల్టర్‌ను నిర్మించడం అభినందనీయమన్నారు. టీడీపీ నాయకులు, పరిశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

శ్రీకాళహస్తి, మార్చి 29(ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తి పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి శనివారం పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు.

